**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:263 | శనివారం ఏప్రిల్ 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## దీదీ దిగిపోయే సమయం వచ్చింది




2లో..

## బెంగాల్‌లో జంగిల్ రాజ్ ఖేల్ ఖతం

- భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక
- టీఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ
- ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు



పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహాటి నుంచి బరిలోకి దింపింది.

## నూతన దిశగా పంచాయితీరాజ్ వ్యవస్థ

**ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్**



2లో..

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమీ



వైసిపి రాజకీయ కుట్రలతో అప్రమత్తంగా ఉండాలని టిడిపి శ్రేణులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కిల్లర్ పార్టీతో టీడీపీ నేతలు అందరూ జాగ్రత్తగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కిల్లర్ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కిల్లర్ పార్టీ దారుణాలకు తెగబడుతోందని.. వారి ఆగడాలు చెల్లనివ్వమని హెచ్చరించారు. జగన్ అండ్ కో రోడ్ల మీదకు వస్తారని, రెచ్చగొడతారని, రప్పా రప్పా అంటారని, ప్రజలను ఇబ్బందులు పెడతారని, చర్యలు తీసుకుంటే రాజకీయ కక్ష అంటారని ఎద్దేవా చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించి.. వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల వంటి అంశాలపై సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా

- కిల్లర్ పార్టీ నేతలు కొత్త ఎత్తుగడలు
- వారి వ్యూహాలకు తగ్గట్లుగా ఉండాల్సిందే
- ఎంతటి దారుణాలకైనా తెగించేస్తున్నారు
- క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో పార్టీ అధినేత చంద్రబాబు

2లో..



## అమరావతిపై అక్కసు వెళ్లగక్కేవారితో ఏం పని

- జగన్ పార్టీని పట్టించుకోవాల్సిన పనిలేదు
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శలు



అమ్మ, అమరావతి, ఆంధ్రప్రదేశ్ అంటే ఇష్టం లేని వారిని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సమాధానం చెప్పాల్సిన అవసరమూ ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రాజకీయం చేయాలనుకుంటే.. ముందు ఇంటిని చక్కబెట్టుకోవాలని హితవుపలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ నేతలకు అసూయ ఎక్కువై, కడుపుమంటతో మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది..

2లో..



## శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం

- భద్రతా ప్రమాణాలపై ఎన్‌జిఆర్‌ఐ నివేదిక
- కాళేశ్వరంలోనూ భాగస్వామ్యం కావాలన్న ఉత్తమ్

2లో..

## వానాకాలంలో సాగు చేసే సన్న వరిరకాలపై సమీక్ష

- అందుబాటులో డిమాండ్ ఉన్న విత్తనాలు
- ఎంఎస్‌పి భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు
- ప్రకటించిన పంటలన్నింటిని కేంద్రమే కొనాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల డిమాండ్

2లో..



కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పి ప్రకటించి, పంటలను కొనే బాధ్యతను మాత్రం రాష్ట్రాలపై వేస్తుందని మంత్రి తుమ్మల అన్నారు. దీంతో రాష్ట్రంపై అధిక భారం పడుతుందని తెలిపారు. ఎంఎస్‌పి ప్రకటించిన ప్రతి పంటను కేంద్రమే కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ

- నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత
- కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి
- తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం



2లో..

## ఏపీ మద్యం కేసు నిందితుల ఇళ్లల్లో ఈడీ సోదాలు




విజయవాడ: ఏపీ మద్యం కేసు నిందితుల ఇళ్లల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, కృష్ణ మోహన్, ధనుంజయరెడ్డి ఇళ్లల్లో శుక్రవారం ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. సిట్ నివేదిక ఆధారంగా హైదరాబాద్, తిరుపతి, విజయవాడల్లోనూ అధికారులు తనిఖీలు చేపడుతున్నారు. మద్యం ద్వారా వచ్చిన ముడుపులను షెల్ కంపెనీలకు మళ్లించి లబ్ధి పొందినట్లు ఈడీ గుర్తించింది. దాదాపు రూ.1000 కోట్ల మేర ముడుపులు అందినట్లు గతంలో చేసిన దర్యాప్తుల్లో ఈడీ ప్రాథమికంగా గుర్తించింది.

## వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు అరెస్టు



వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబును పోలీసులు అరెస్టు చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు, ఆయన భార్య లక్ష్మీదుర్గ ఇవాళ రాజమహేంద్రవరం కోర్టుకు వచ్చారు. కోర్టు నుంచి బయటకి రాగానే ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన కేసులో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. కాకినాడలోని సర్పవరం పీఎస్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో కోర్టు సముదాయం చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు.

# గంగ, కావేరి.. నడుమ 'నారీశక్తి'!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిగూఢ ఆలోచనాపరుడు. ఆయన మనసులో ఏముందో ఎప్పుడూ అర్థం చేసుకోలేం. అందుకు ప్రయత్నిస్తే చిక్కుల నెదుర్కోవలసివస్తుంది కూడా. మూడు సంవత్సరాల క్రితమే పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుపరిచేందుకు, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ప్రస్తుత సందర్భంలో ఆయన ప్రభుత్వం ఎందుకు పూనుకున్నది? పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల లబ్ధి పొందేందుకా? పశ్చిమాసియా సంక్షోభంతో వాటిల్లుతోన్న ఆర్థిక బాధల నుంచి ప్రజల ఆలోచనలను మళ్లించేందుకా? మహిళా ఉద్ధారకుడుగా తనకు ఉన్న సువిఖ్యాతిని మరింతగా సుప్రతిష్ఠితం చేసుకునేందుకా?ఉద్దేశం ఏదైనా కావచ్చుగానీ రాజకీయ పర్యవసానాలు చాలా ప్రముఖమైనవి. చట్టసభలలో మహిళలకు ప్రాతినిధ్యం విషయమై ప్రారంభమైన చర్చ మరింత వివాదాస్పదమైన విషయానికి మళ్లింది-- డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన). ఈ వివాదాస్పద అంశం మళ్లీ చర్చల్లోకి రావడంతో ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య వ్యత్యాసాలు, విభేదాలు, విభజనల వ్యవహారాలు మళ్లీ ప్రజల మాటామంతీలోకి వచ్చాయి.నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలకు ప్రతికూలంగా అమలయితే మున్నెన్నడూలేని రీతిలో ఆందోళనలు ప్రజ్వరిల్లుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల పోరులో తలమునకలై ఉన్న తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ సైతం అటువంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. ఇది రాజకీయ వ్యాకులతా? లేక వ్యవస్థాగతమైన ఆందోళనకు ప్రతిబింబమా? రెండూ అని చెప్పితీరాలి. ఇది ఇబ్బందికరమైన సమాధానం, సందేహం లేదు.అంకెలతో ఆరంభమవుదాం. గత ఐదు దశాబ్దాలలో దక్షిణాదిలో కంటే ఉత్తర భారతావనిలో జనాభా పెరుగుదల చాలా వేగంగా జరిగింది. ప్రజారోగ్యం, విద్య, కుటుంబ నియంత్రణ రంగాలలో దక్షిణాది రాష్ట్రాలు మొదటి నుంచీ నిధులు భారీగా వినియోగించి జనాభా పెరుగుదలను నియంత్రించాయి. ఈ విషయంలో హిందీ భాషా రాష్ట్రాలు వెనుకబడిపోయాయి. రాజ్యాంగం నిర్దేశించినట్టు జనాభా గణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య 2026 జనాభా గణన అనంతరం తగ్గిపోతుంది. ఇది జనాభా వాస్తవికతే గానీ రాజకీయ ఆక్షేపణ కానే కాదు. అసలు సమస్య రాజకీయాలలోను, విశ్వాసంలోను ఉన్నది. ఇది ఒక విధంగా విశ్వాస లోప రుగ్మత అని చెప్పితీరాలి.అన్ని రాష్ట్రాలలోను లోక్‌సభ సీట్లు 50శాతం మేరకు పెంచుతామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రతిపాదించారు. ఏ రాష్ట్రమూ ఏ విధంగా నష్టపోకుండా ఉండేందుకు అది ఆచరణసాధ్యమైన రాజీకి ప్రాతిపదిక అయివుండదగింది. అయితే అమిత్ షా ప్రతిపాదన చాలా ఆలస్యంగా వచ్చింది. పైగా ప్రతిచర్యాత్మకమైనదిగా కనిపించింది. విస్తృతస్థాయి సంస్కరణలకు పూనుకున్నప్పుడు సంబంధిత వ్యక్తులు అందరితో ఓర్పుగా, నేర్పుతో సంప్రదింపులు జరిపి ఆ ప్రక్రియకు సార్వత్రిక సమ్మతి, విశ్వసనీయతను సాధించవలసి ఉన్నది. అయితే మోదీ ప్రభుత్వం సరిగ్గా ఈ విషయంలోనే తప్పటడుగు వేసింది.ముందుగా ముఖ్యమంత్రులతో సహా అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి చర్చించలేదు. అలా ప్రజాస్వామికంగా వ్యవహరించకుండా మహిళా రిజర్వేషన్ అమలుపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని ఆ తరువాత ఆ నిర్ణయాన్ని రాజకీయ పక్షాలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసింది. మనది ఒక సమాఖ్య వ్యవస్థ. ఏ సమాఖ్య వ్యవస్థలో అయినా తమ నిర్ణయాలను ప్రతిపక్షాలు ఎలా అవగాహన చేసుకుంటున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం తప్పక దృష్టిలో పెట్టుకోవాలి. మహిళా రిజర్వేషన్ నిర్ణయంపై ప్రభుత్వ కథనం విశ్వసనీయమైనదిగా ప్రతిపక్షాలు భావించలేదు. అయితే ఈ సమస్యను ఉత్తరాది వర్సెస్ దక్షిణాది అనే వైఖరితో చూడడం తప్పుదారి పట్టడమే అవుతుంది. నిశితంగా, నిష్పాక్షికంగా ఆలోచించడంలో మానసిక బద్ధకాన్ని చూపడమేనని కూడా చెప్పవచ్చు.రాజకీయ రంగంలో తమ ప్రాబల్యం ఎలా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాలు ఇతర రంగాలలో తమ ప్రభావాన్ని బాగా పెంపొందించుకున్నాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే భారతదేశ పురోగతికి అవి చోదకశక్తులుగా ప్రభవించాయి. ఆ స్థానాన్ని నిలబెట్టుకుంటున్నాయి. జీడీపీలో వాటా, ఎగుమతులు, పన్ను ఆదాయాలలో దక్షిణాది రాష్ట్రాలు అగ్రగాములుగా ఉన్నాయి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ మొదలైన నగరాలు గ్లోబల్ ఇన్నోవేషన్ నెట్‌వర్క్‌లో అంతస్థగితమయ్యాయి. పార్లమెంటు దేశ జనాభాను ప్రతిబింబిస్తే ఆర్థిక వ్యవస్థ పాలనా దక్షత, ఆర్థిక సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది. మరి ఆర్థిక రంగంలో దక్షిణాది రాష్ట్రాలు చాలా ముందంజలో ఉన్నాయి. మానవాభివృద్ధి, అక్షరాస్యత, ఆరోగ్య భద్రత మొదలైన సామాజిక అభివృద్ధి సూచీలలో కూడా దక్షిణాది రాష్ట్రాలే అగ్రస్థానాలలో ఉన్నాయి. అయితే, ఇప్పుడవి ఒక ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. జనాభా నియంత్రణలో సాధించిన విజయాల కారణంగా పార్లమెంటులో తమ రాజకీయ ప్రాబల్యాన్ని కోల్పోయే విపత్కర పరిస్థితి వాటికి ఏర్పడింది. రాజకీయాలు తరచూ ఉపేక్షించే మార్గాలలో సాంస్కృతిక, సామాజిక సమైక్యత మరింత ప్రగాఢమవుతోంది. జార్ఖండ్ బిడ్డ ఎమ్‌ఎస్ ధోనీ చెన్నైలోని క్రికెట్ అభిమానులకు కులదైవం అయిపోలేదూ? తెలుగు సినిమా ప్రతిభకు నిలువెత్తు దర్పణంగా నిలిచిన ఆర్‌ఆర్‌ఆర్ భారతావని అంతటా, అన్ని భాషల వారిని అలరించలేదూ సరే, వలసలకు ఉత్తర, దక్షిణ హద్దులు ఉంటాయా? దక్షిణాది టెక్‌హబ్స్‌లో ఉత్తరాది భారతీయులు ఎంతమంది లేరూ? దక్షిణాది వృత్తి నిపుణులు ఉత్తరాది నగరాలలో రాణించడం లేదూ? రాజకీయాలు అంగీకరించిన దానికంటే ఎక్కువగా ఉత్తరాది, దక్షిణాది భారతీయులు 'కలసి ఉంటే కలదు సుఖం'గా జీవన వ్యాపకాలలో నిమగ్నమై వర్ధిల్లుతున్నారు, సందేహం లేదు. అయితే సాంస్కృతిక సమైక్యత రాజకీయ భరోసాకు ప్రత్యామ్నాయం కాదు, కాబోదు.దక్షిణాదిలో సుస్థిర ఉనికిని సాధించుకోవడానికి బీజేపీ అన్ని విధాలా ప్రయత్నిస్తోంది.




# వానాకాలంలో

## సాగు చేసే సన్న వరిరకాలపై సమీక్ష

మొదటి పేజీ తరువాయి

సచివాలయంలో వ్యవసాయశాఖ కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి మరియు కమిషన్ సభ్యులతో సమావేశమైన మంత్రి తుమ్మల, వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం అందుబాటులో ఉంచాల్సిన వరి రకాల ఎంపిక, విత్తన లభ్యత, సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం వివిధ రకాలను సిద్ధం చేసినట్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత సంవత్సరం 33 రకాల సన్న రకాలను అందుబాటులో ఉంచడం వలన రైతులు అమ్మకాల సందర్భంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు, కొన్నింటికి బోనస్ కూడా రాకుండా ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడుపోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబోతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులతో కవిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. తెలంగాణ జాగృతి పేరుతోనే ఇప్పటికే చేరికలు ప్రారంభమయ్యాయి. బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు, పలువురు కార్యకర్తలు కవిత సమక్షంలో పార్టీలో చేరారు. జాగృతి జనం బాట కార్యక్రమంతో పార్టీకి సంబంధించిన గ్రౌండ్ వర్క్‌ను ఆమె పూర్తి చేశారు. అటు అధికార పార్టీ కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీ నీ ,మరోవైపు బిజెపిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు కవిత. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు కవిత. కవిత పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు నాంది పలకనున్నారు. ఇంటిపార్టీతో బందం తెంచుకున్న ఆమె తెలంగాణ రాజకీయాల్లో కొత్త జెండా పాతబోతున్నారు. తనకున్న పరిచయాలు, వాక్చాతుర్యంతో ఆమె ముందుకు నడవాలని చూస్తున్నారు. ప్రధానంగా మహిళలను, ఎస్సీ, బిసి వర్గాలను అక్కున చేర్చుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం

మొదటి పేజీ తరువాయి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం తవ్వకాలలో అనుకరించాల్సిన భద్రతా ఏర్పాట్లపై నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సమగ్రంగా రూపొందించిన నివేదికను శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎన్.జి.ఆర్.ఐ ప్రధాన శాస్త్ర వేత్త సత్యనారాయణ అందించారు.

సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్.జి.ఆర్.ఐ సంస్థను అభినందించడంతో పాటు ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ పనుల పురోగతితో పాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో బాగమైన మెడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజ్ ల పునరుద్ధరణకు గాను ఎన్.జి.ఆర్.ఐ ఆధ్వర్యంలో భూపరిశోధన( సాయిలు టెస్ట్) భాగస్వామ్యం కావాలన్నారు. శుక్రవారం రోజు డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఈ మేరకు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఇ ఎన్ సి రమేష్ బాబు సొరంగ మార్గం తవ్వకాల నిపుణుడు పరిక్షిత్ మెహ్రా,ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగాఎన్.జి.ఆర్.ఐ రూపొందించిన నివేదిక పై అయన మాట్లాడుతూ ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకాల సమయంలో జరిగిన దురదృష్టకర సంఘటన పునరావృతం కాకుండా ఉండేందుకే తవ్వకాల సమయంలో అనుసరించాల్సిన భద్రతా ప్రమాణాలపై ఎన్.జి.ఆర్.ఐ తో సమగ్రంగా సర్వే నిర్వహినట్లు ఆయన తెలిపారు.

వ్వకాల సమయంలో ముందస్తుగా ప్రమాదవకాశాలను గుర్తించేందుకు వీలుగా ఈ సంస్థ సీస్మిక్ ఇమేజింగ్,ఎలక్ట్రికల్ రెసిస్టివిటి టొమోగ్రఫీ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించినట్లు ఆయన వివరించారు. సొరంగ మార్గం తవ్వకాలలో కార్మికుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం మొదట ప్రాధాన్యతాంశంగా పెట్టుకుందన్నారు. అందుకు తగినట్లు గానే ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్తల మార్గదర్శనానికి అనుగుణంగానే సొరంగ మార్గం తవ్వకాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఎన్.జి.ఆర్.ఐ రూపొందించిన నివేదిక లో స్ట్రెస్ జోన్ లు,నీటి ఊరట లతో పాటు సొరంగమార్గం పై భాగం తదితర అంశాల పై ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్తలు సమగ్రంగా అధ్యయనం జరిపారని ఆయన తెలిపారు.ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ పనుల పై ఆయన మాట్లాడుతూ వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఎలక్ట్రిక్ లోడర్లు,భారీ డంపర్ల తోడ్పాటుతో ఇప్పటి వరకు 151.50 మీటర్ల తవ్వకం పూర్తి అయిందన్నారు. దేశీయ,అంతర్జాతీయంగా సంస్థల నుండి ఆధునిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాంగాన్ని సమీకరించి రెండు వైపులా నెలకు 200 మీటర్ల వరకు తవ్వకాలు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# హుగ్లీ నదిలో ప్రధాని విహారం

**బెంగాలీల్లో గంగానదికి ప్రత్యేకత ఉంది**

**ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్న మోడీ**

ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఈ రోజు ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు,

ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హౌవ్‌డా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

# దీదీ దిగిపోయే సమయం వచ్చింది

మొదటి పేజీ తరువాయి

పశ్చిమబెంగాల్‌లో జరిగిన తొలి దశ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందిస్తూ.. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని దీంతో స్పష్టమైందన్నారు. ఇక, దీదీ (సీఎం మమతా బెనర్జీని ఉద్దేశిస్తూ) దిగిపోయే సమయం ఆసన్నమైందన్నారు. కోల్‌కతాలో జరిగిన విలేకరుల సమావేశంలో అమిత్‌షా ఈ వ్యాఖ్యలు చేశారు.

తొలి దశలో భాగంగా 152 సీట్లకు పోలింగ్ జరగ్గా.. అందులో 110కి పైగా స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కేంద్ర మంత్రి ధీమా వ్యక్తం చేశారు. 'మాకు అందిన సమాచారం ప్రకారం.. బెంగాల్ ప్రజలు తమ భవిష్యత్తును తొలి దశలోనే నిర్ణయించుకున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోని అభివృద్ధికి వారు మొగ్గు చూపారు. తొలిదశ పోలింగ్ చూస్తే.. దీదీ దిగిపోయే సమయం వచ్చిందని, భాజపా అధికారాన్ని చేపట్టనుందనేది స్పష్టమవుతుంది' అని అమిత్‌షా అన్నారు. భాజపా అధికారంలోకి వస్తే.. పశ్చిమ బెంగాల్‌లో భయానక పాలనను అంతం చేస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. మార్పు అంటే.. చొరబాటు రహిత బెంగాల్‌గా మార్చడమేనన్నారు. అవినీతి, బుజ్జగింపులు, దోపిడీల నుంచి స్వేచ్ఛ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.

అవన్నీ వదంతులే..

బెంగాల్‌లో భాజపా అధికారంలోకి వస్తే.. పాలన బయట నుంచి ఉంటుందంటూ మమతా బెనర్జీ (ఘీఎఘ్ఘ దీఘఅవతీయవవ) వదంతులు వ్యాపింపజేస్తున్నారని విమర్శించారు. 'దీదీ గారు.. మీకు ఒకటి చెప్పాలి. ఇక్కడే పుట్టి, బెంగాలీలో చదువుకుని, ఆ భాషను మాట్లాడగలిగేవారే.. బెంగాల్‌లో తర్వాతి సీఎం అవుతారు. అయితే, అది మీ మేనల్లుడు (అభిషేక్ బెనర్జీని ఉద్దేశిస్తూ) కాదు. ఆ ముఖ్యమంత్రి ఒక భాజపా కార్యకర్త' అని అమిత్‌షా అన్నారు.

# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమీ

మొదటి పేజీ తరువాయి

కేడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశర చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న అరాచకాలను వివరించారు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి వచ్చిందనే విషయాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు బరితెగింపు వంటి అంశాలను



ప్రస్తావించారు. తన జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను తప్ప... నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదని.. ఇది తనకు కొత్తగా ఉందని తెలిపారు. వైసీపీ సోషల్ సైకోలతో తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ లాంటి పార్టీని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఎద్దేవా చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని గొడ్డలి పార్టీ ఎమ్మెల్సీ హత్య చేశారని.. కోర్టులో సాక్ష్యం చెప్పినవారిని కూడా బెదిరించారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ చేసే అరాచకాలను అనునిత్యం ప్రజలకు కేడర్ వివరిస్తూనే ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అవకాశాలను ఉపయోగించుకుని కార్యకర్తలు నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేస్తే ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. 2019లో వైసీపీ గెలిచాక ఏపీలో అభివృద్ధి జరగలేదని ప్రస్తావించారు. తనను అరెస్టు చేసినా, పార్టీని ఇబ్బంది పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాలను దాటి సామాన్య ప్రజలను కూడా జగన్ హయాంలో ఇబ్బందులకు గురి చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తు చేయాలని అన్నారు. మనం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడంతోపాటు.. కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం పడే కష్టలను ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీలో కార్యకర్తలే అధినేతలని.. పార్టీ కూడా కార్యకర్తలను అలాగే గౌరవిస్తోందని స్పష్టం చేశారు. అన్యాయం జరిగిందని జగన్ రెడ్డి పరామర్శకు వెళ్తారని... కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపేస్తారని... కానీ తన కారు కింద పడిపోయిన కార్యకర్తను మాత్రం ఎందుకు పరామర్శించరని ప్రశ్నించారు. కడపలో సొంత పార్టీ కార్యకర్తనే హత్య చేశారని ఆరోపించారు. కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ప్రభుత్వ భూములను దోపిడీ చేశారని ఆగ్రహించారు. పంపకాల్లో విభేదాలు రావడంతో దస్తగిరి అనే వైసీపీ కార్యకర్తను చంపేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. వాళ్ల అనుచరులను వాళ్లే చంపుకుని నేరం తమపై నెట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలయ్యేదాకా మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను వాడుకున్నారని... అధికారంలోకి వచ్చాక న్యాయం చేయాలని జగన్ చెల్లెలు వైఎస్ సునీతారెడ్డి అడిగితే సైలెంట్‌గా ఉండమని ఆమెను కూడా బెదిరించారని ఆగ్రహించారు. ఆస్తి విషయంలో తల్లి, చెల్లిపై ఎవరైనా కోర్టుకు వెళ్తారా..? అని మండిపడ్డారు.

# నూతన దిశగా పంచాయితీరాజ్ వ్యవస్థ

మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ నూతన దిశగా ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు. గ్రామ స్వరాజ్యం దిశగా ఏపీ వేగంగా అడుగులు వేస్తోందని.. స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగుతోందన్నారు. గ్రామ సభలకు పూర్వవైభవం వచ్చిందని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ సమన్వయంతో గ్రామ సభలు, పల్లె పండుగ 1.0 / 2.0 విజయవంతం అయ్యాయని అన్నారు. స్వచ్ఛ రథాలు, ఎస్‌ఎల్‌ఆర్‌ఎమ్(÷ూఒఖీఓ) కార్యక్రమాలు, మ్యాజిక్ డ్రైన్స్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ గ్రామ స్వరాజ్యం యాత్రలో భాగస్వాములైన ప్రజలకు, సర్పంచ్‌లకు, వార్డ్ సభ్యులకు, పంచాయతీరాజ్ అధికార యంత్రాంగానికి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## అమరావతిపై అక్కసు వెళ్లగక్కేవారితో ఏం పని

మొదటి పేజీ తరువాయి

చేసేది తామే అని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రను, విశాఖను కబ్జా చేసి, ఎవరూ బతకలేకుండా ఆస్తులు లాక్కున్నారని ఆరోపించారు. విశాఖ వాసుల మంచితనాన్ని దౌర్జన్యంగా దోచుకున్నారని అన్నారు. రుషికొండను బోడికొండను చేయటంతో పాటు స్టీల్ ఎ÷-లాంట్‌ను మూసివేయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారాలు, వ్యవహారాలను సర్వనాశనం చేసిన వారు ఇప్పుడు ఉత్తరాంధ్ర మంచి చెడుల గురించి మాట్లాడటానికి సిగ్గుపడాలన్నారు.కూటమి అధికారంలోకి వచ్చాక స్టీల్ ఎ÷-లాంట్‌ను తిరిగి ఓపెన్ చేయించామని మంత్రి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు, లోకేశ్ కృషితో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏపీకి వచ్చిందన్నారు. అర్సెల్లార్ మిట్టల్‌తో పాటు ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉత్తరాంధ్రకు క్యూ కడుతున్నాయని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల పండుగను కూటమి ప్రభుత్వం ఉందనే ధైర్యంతో సగర్వంగా జరుపు కుంటోందన్నారు. వైసీపీ హయాంలో పార్టీ మీటింగ్‌లు పెడతారని వీసీలు కూడా భయపడిపోయారని సంధ్యారాణి పేర్కొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల హక్కులను కాల రాయడం సమంజసం కాదు

- ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి...
- ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ అమలు పరచాలి..
- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి...

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాసరెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కాటన్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ పుట్ట రామిరెడ్డి గారితో కలిసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయాలని బస్సు కండక్టర్లకు డ్రైవర్లకు ఇతర సిబ్బందికి వేతన సవరణ చేసి వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రథచక్రాలను అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడమేనని ఆయన అన్నారు. డ్రైవర్లు కండక్టర్లతో వ్యక్తి చాకిరీ చేయించుకుంటూ వారికి సరైన విధంగా జీతాలు ఉద్యోగ భద్రత కల్పించకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా తమ హక్కులు వినియోగించుకొని సమ్మె చేస్తున్న కార్మికులపై నిర్బంధం విధించడం ప్రభుత్వం నిరంకుశ విధానానికి నిదర్శనమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా తమ హక్కులను రక్షించుకునేందుకు ఉద్యమం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు ఏర్పాటు చేసుకున్న టెంట్లను పోలీసుల చేత తొలగించడం దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. అంతేకాకుండా కనీసం కండక్టర్లు ఆర్టీసీ ఉద్యోగులు వండుకున్న అన్నాన్ని కూడా తిన నీవ్వకపోవడం బాధాకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భావనల మధు, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీలు నిరంజన్, లింగం, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగయ్య, రాజు అశోక్ అంజి మాస్టర్, రాజు, అశోక్,
జిల్లా జేఏసీ నేత దార సుందర్, రవీందర్, జగదీశ్వర్, ప్రకాష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛత పై అవగాహన

- గ్రామ సర్పంచ్ అంబాల రాజు ఆధ్వర్యంలో

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 24(జనసముద్రం)**





హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వచ్ఛతపై ప్రత్యేక చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ కలలుగన్న భారతదేశం కేవలం స్వాతంత్ర్యంతోనే కాదు, పరిశుభ్రతతో కూడిన సమాజంతోనే సార్థకమవుతుందని తెలిపారు.స్వాతంత్ర్యం కంటే పారిశుధ్యమే ముఖ్యమని గాంధీజీ భావనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలందరూ తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబం తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో పాటు వాటిని వినియోగించుకోవాలని సూచించారు.బహిరంగ మలవిసర్జన వల్ల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, దాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా క్రమపద్ధతిలో నిర్వహించుకోవాలని, గ్రామ శుభ్రతను కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని అన్నారు.నీటి సంరక్షణపై దృష్టి సారిస్తూ, వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని వివరించారు.స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాధించడంలో గ్రామ ప్రజల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వచ్ఛత వైపు ఒక అడుగు వేస్తే దేశం పరిశుభ్రంగా మారుతుందని అంబాల రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు: బీ ఆర్ ఎస్

- మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 24(జనసముద్రం)**



కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారం చేసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ అన్నారు.మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందంటూ చేసిన ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని దుష్ప్రచారం చేశారని, ఈ ప్రచారాన్ని హైకోర్టు తీర్పు తిప్పికొట్టిందని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పు వెనుక రాజకీయ కుట్రలు ఉన్నాయని ఆరోపించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు ఒకే మేడిగడ్డ బ్యారేజ్ కాదని, ఇది మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 20 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, 250 మీటర్ల సొరంగంతో కూడిన భారీ ప్రాజెక్టు అని వివరించారు. 300 పిల్లర్లలో రెండు పిల్లర్లకు మాత్రమే పాక్షిక పగుళ్లు వచ్చినప్పటికీ, మొత్తం ప్రాజెక్టు కూలిపోయిందని తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి, శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.1 కోటి నష్టపరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్లు కట్టడాలను ఆపుతున్న కార్యదర్శి.

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలో పేదోళ్ల ఇంటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ రాజ్యం మళ్లీ తెచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గం లో ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ రాజ్యంతో పేదోని కలని నిజం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేస్తున్న కార్యదర్శి వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన జజ్జరిబాగ్యవ్వ కు ఇంద్రమ్మ ఇల్లు మంజూరైది బేస్మెంట్ పూర్తి చేసి భీములు పోయడం జరిగింది నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఇల్లు కట్టకూడదని కూలీలను పనిచేయకూడదని బెదిరింపులకు గురిచేస్తూ భాగ్యవ్వ ను ఇల్లు కట్టకుండా గత నెల రోజులుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అధికారులకు ఎంతమందికి చెప్పిన పట్టించుకోవడం లేదు ఇందిరమ్మ ఇల్లును అడ్డుకొని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేస్తున్నటువంటి కార్యదర్శి దేవరాజు పై చర్యలు తీసుకొని ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా చూడాలి లబ్ధిదారులు ఉన్నంత అధికారులను వేడుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలను అమలు చేయాల్సిన గ్రామ కార్యదర్శులు రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండడంతో లబ్ధిదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోన్నట్లయితే లబ్ధిదారులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేయనున్నారు

# ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీల సంక్షేమం దిశగా చర్యలు,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 24, 2026:**





మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులలో ఉపాధి హామీ కూలీల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగామోహన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఉష్ణోగ్రత తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం 6 గంటలకు పని ప్రదేశానికి చేరుకొని 11 గంటల లోగా ఇళ్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాలలో నీడ, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో రహదారులు, నిబంధనల ప్రకారం వ్యక్తిగత సంబంధిత పనులు మంజూరు చేస్తామని, కూలీలు 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా గుర్తించిన పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలను ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అవసరం అయిన వారికి ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, ఫారం పాండ్లు, చాపల చెరువులు వంటి పనులను మంజూరు చేస్తామని తెలిపారు. పనుల నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్న భీమిని, బిట్టూరుపల్లి, చిన్న గుడిపేట క్షేత్ర సహాయకులు లీలావతి, సాయిరాం, సత్యనారాయణ లను శాలువాలతో సత్కరించి నగదు బహుమతి అందజేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ల వివరాలు తెలుసుకొని వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ బికర్ణదాస్ తో కలిసి హాజరు పట్టిక, భూభారతి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభకు అధికారులతో కలిసి హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరిపాలన సౌలభ్యం కొరకు గ్రామ సర్పంచ్, ఎం పి టి సి, ఎం పి పి, జిల్లా పరిషత్ వ్యవస్థల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో స్థానికత కలిగిన ప్రజా ప్రతినిధులకు సమస్యలపై పూర్తి అవగాహన ఉంటుందని, తద్వారా సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అద్దుతాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వం పథకాలు విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతలు హాజరుకావాలని, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.అనంతరం కన్నేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. వేసవి అయినందున వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంల సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్‌హెచ్‌ఓ నర్సింహారావుకు ఘన సత్కారం



జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 24(జనసముద్రం)**



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌హెచ్‌ఓ (ఎస్ఐ) నర్సింహారావును మండలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన ఉపసర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు అంబాలా అనిల్ కుమార్ ఘనంగా శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అంబాలా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు తమ సేవలను ప్రజలకు అంకితం చేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.నూతన బాధ్యతల్లో నర్సింహారావు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు, ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ బారిన పడి యువ కూలీ మృతి -- గ్రామంలో విషాదం

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 24(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన ఏల్పూరి అమర్నాథ్ (31) అనే యువ హమాలీ వడదెబ్బకు గురై శుక్రవారం మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది.రోజువారీ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న అమర్నాథ్ తీవ్ర ఎండలో పని చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురైనట్లు స్థానికులు తెలిపారు. వెంటనే ఆయనను చికిత్స కోసం తరలించేలోపే పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.మృతుడికి భార్యతో పాటు ఐదేళ్ల చిన్నారి కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ఏకైక ఆధారంగా ఉన్న అమర్నాథ్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి.ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

**వడదెబ్బలపై అప్రమత్తంగా ఉండాలి**

ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు మధ్యాహ్న వేళల్లో బయట పనులు తగ్గించడం, తగినంత నీరు తాగడం, తలపై కవచం ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 25**



కూకట్పల్లి మూసాపేట్ డివిజన్ లో పలు అభివృధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు శుక్రవారం ఉన్నాడు ప్రారంభోత్సవశీ చేసారు
మూసా పేట్ డివిజన్ - వడ్డెర బస్తి - లేయింగ్ అఫ్ 100 యం.యం. డయా మంచినీటి వాటర్ పైప్ లైన్ ఏర్పాటు ఇంటి నెంబర్ : 12- 4 - 92 టు 12 - 14 -68 వరకు రూ. 6.8 లక్షల రూపాయలతో
అనంతరం జనతా నగర్ లో జిల్లా అక్షయ్ ఏర్పాటు చేసిన చలి వేంద్రం ను ప్రారంభించారు.
ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, తుకారాం, మల్లేష్, అరుణ్, సత్యనారాయణ, రాము, వినోద్, సుందర్, హరిత, శ్యామల, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పట్లోళ్ల నాగిరెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 25**




కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి జన్మదిన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. పార్టీ నియోజకవర్గ కార్యాలయం హేమ దుర్గ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .కేక్ కట్ చేసి నాగిరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు .శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీని అంటిపెట్టుకొని ఉండి సుదీర్ఘకాలం సేవ చేస్తూ పార్టీలోని నాయకులకు యువతకు నాగిరెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మార్గదర్శకంగా నిలవాలని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, తూము వేణు, ప్రకాష్ ముదిరాజ్, రాజేందర్ ,రాము, అస్లాం, కొండల్, కుమారస్వామి, వినోద్, అక్బర్ ,జగదీష్ , సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.

# బాలనగర్ పరిధిలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 25**




కూకట్పల్లి బాలానగర్ డివిజన్ పరిధిలో పలు అభివృధి పనులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు శుక్రవారం రోజున ప్రారంభోత్సవ చేసారు

1. రాజీవ్ గాంధీ నగర్ లేయింగ్ అఫ్ 100 యం.య డయా
మంచినీటి వాటర్ పైప్ లైన్ ఏర్పాటు రూ. 9.5 లక్షల రూపాయలతో
2. ఫిరోజ్ గూడ - లేయింగ్ అఫ్ 100 యం.యం. డయా మంచినీటి వాటర్ పైప్ లైన్
ఏర్పాటు ఇంటి నెంబర్ : 17 - 4 - 71 /2 టు 7 - 4 -65 వరకు ఫిరోజ్ గూడ లో
రూ. 10 .3 లక్షల రూపాయలతో

ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఖాజా, దారం సతీష్ గుప్తా, కవిత, సుజాత గౌడ్, రత్నం, ఎడ్ల ప్రభాకర్, సూరి, బాబా తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అక్రిడిటేయేషన్ కార్డుల మంజూరు,

- సమాజానికి ఉపయోగపడే వార్తలు అందించి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి,
- అక్రిడిటేయేషన్ కార్డుల ప్రక్రియ పారదర్శకతతో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్/జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ స్నేహ శబరీష్,

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24**




మహబూబాబాద్ జిల్లాలో 2026-2028 సంవత్సరానికి సంబంధిచిన మీడియా అక్రిడిటేయేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ స్నేహ శబరీష్ అన్నారు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, దరఖాస్తుల సంఖ్య, పరిశీలన విధానం గురించి డీపీఆర్ఓను అడిగి తెలుసుకున్నారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకే అక్రిడియేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంస్థ గుర్తింపు వంటి అంశాలను ప్రామాణికంగా పరిగణించాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా (447) ఆన్లైన్ దరఖాస్తులు వచ్చాయని, అట్టి దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి అక్కడేషన్ అందించాలని,ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, బాధ్యతాయుతంగా నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందించాలన్నారు. అక్రిడియేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో డీపీఆర్ఓ పి. రాజేంద్ర ప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సి.హెచ్ శ్రీనివాస్, ఈరగాని బిక్షం, వేముల అయోధ్య రామయ్య, నవాబ్, , షేక్ అక్రం, ఎం.మోహన్ రెడ్డి, గాడిపెల్లి శ్రీహరి, ఉమ్మగాని మధు, ఉప్పల రంగ, సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే గొప్ప స్థాయికి చేరుకోవాలని, పిల్లలకు నైపుణ్యత ఉన్న సబ్జెక్టులో పట్టు పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలి,

- తల్లిదండ్రులు,పిల్లలతో స్వయంగా సమావేశం,
- సంక్షేమ వారోత్సవాలు: పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24**




మహబూబాబాద్ జిల్లా లో నరసింహులపేట మండలంప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నరసింహులపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పేరెంట్స్, టీచర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించే బాధ్యత తల్లిదండ్రులదేనని, చదువుతో పాటు క్రీడలు, నైతిక విలువలు కూడా నేర్పించాలని కోరారు.ఏ స్కూల్ లో వున్నా సౌకర్యలను, విద్య బోధను ను చూసి, ప్రైవేట్ స్కూల్ లో చదివే విద్యార్థులను ఈ స్కూల్ లో జాయిన్ చేయటం చాలా శుభపరిణామనీ, ఆదర్శభావాలతో పిల్లలను పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు, ప్రస్తుతం విద్యా సంస్థలలో అనేక సౌకర్యాలు, యోగ మెడిటేషన్, ఇండస్ట్రియల్ టూల్స్ తదితర కార్యక్రమాలు ఉన్నాయని అన్ని వినియోగించుకుని విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఇతర సామాజిక అంశాల్లో నైపుణ్యత చూపించాలన్నారు, ఇంత చిన్న పాఠశాలలో మాక్ పార్లమెంట్ నిర్వహించడం బాగుందని అన్నారు, ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించి మెమోంట్ లను అంతచేసినారు, స్కూల్ లో స్టూడెంట్స్ విజ్ఞానం నిమిత్తం ఏర్పాటు చేసిన లైబ్రరీ నీ సందర్శినారు, లైబ్రరీలోని వివిధ సబ్జెక్టుల సామాజిక అంశాల సంఘసంస్కర్తల రచనలు బుక్కులు ఉంటాయని వాటి ద్వారా పిల్లల మేధస్సు పెంచడం కోసం ఉపయోగించాలని తెలిపారు, పీఎం శ్రీ పథకంలో ఉన్న ఈ పాఠశాల ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యాసంస్కరణల పక్కాగా అమలు చేయాలని సూచించారు, విద్యార్థినీ విద్యార్థులకు చక్కటి విద్యతోపాటు ఉన్నత విలువలు తో కూడిన విద్యను అందిస్తున్నటువంటి విద్యాశాఖ అధికారులను ఆమె అభినందించారు,అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, వంట గదిని పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన విద్యార్థుల ఫోటో గ్యాలరీని పరిశీలించారు.విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, ఎంఈఓ, ఎంపీడీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్..

- గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24**




మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో ఉప్పరపల్లి గ్రామానికి చెందిన తండ జనార్దన్ - సుజాత కొడుకు,ఉప్పరపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,వార్డ్ సభ్యులు తండ సంపత్ గౌడ్ సోదరుడు బి ఎస్ ఫ్ జవాన్ తండ యాకంభ్రం వివాహం వెన్నెలతో జరగగా రిసెప్షన్ వేడుకకు ఇట్టి రిసెప్షన్ వేడుకకు ముఖ్య అతిధిగా హాజరైన డీసీసీ అధ్యక్షురాలు డా,,.ఉమా మురళీ నాయక్, చిలువేరు సమ్మిగౌడ్ సహా పలువురు ప్రముఖులు హాజరు అయ్యి నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు బహుకరించి, నిండు నూరేళ్లు సుఖ, సంతోషాలతో, పిల్లా పాపలతో ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీస్సులు ఇచ్చారు.. వివాహ వేడుక సందర్భంగా తోటి స్నేహితులు తెచ్చిన కేక్ నీ మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ చేతుల మీదుగా గా కట్ చేసి నూతన ధూవరులకు తినిపించారు..పిలవగానే తన తమ్ముడి వివాహ వేడుకదు విచ్చేసి ఆశీస్సులు పంచిన డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తండ సంపత్ గౌడ్ కృతజ్ఞతలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు వెంట కాంగ్రెస్ నాయకులు సమ్మిగౌడ్ చిలువేరు,మెట్టు రవి, తండా శ్రీనివాస్, అడపా రమేష్, బండారు శంకరయ్య, కోమాకుల రమేష్, బైరు రాజు, శాగంటి రాములు, పబ్బతి సారంగం, వత్సలా సాంబయ్య తదితరులు హాజరై వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు..

# ప్రజలకు తెలిసేలా వార్తలు వాస్తవాలను ప్రచురించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 24, 2026:**




మీడియా సంస్థలు ప్రజలందరికీ వాస్తవాలు తెలిసేలా వార్తలు ప్రచురించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ కన్వీనర్ మాదంశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ దినపత్రికలు, న్యూస్ చానళ్లు ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని తెలిపారు. 2026-28 సంవత్సరాలకు గాను ప్రభుత్వ ఉత్తర్వులు 252, ఆర్.టి. 103 ప్రకారం అర్హత గల వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేయడంలో కమిటీ ప్రభుత్వ ఉత్తర్వుల మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సరైన గుర్తింపు, అర్హత లేనివారు పాత్రికేయులుగా చలామణి కావడంతో అసలైన పాత్రికేయులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్రిడిటేషన్ కోసం ఆన్ లైన్ లో అందిన దరఖాస్తులను కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత గల వారిని ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు అల్లువెల్లి రమేష్ రెడ్డి, గొల్లపల్లి సిద్ధార్థ, పార్వతి సురేష్ కుమార్, దేగ సత్యనారాయణ, మొహమ్మద్ ఇమాద్ ఉద్దీన్, రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, అయినంపూడి నవీన్ కుమార్, గొల్లన నరేష్, బెక్కం సదానందం, మొదంపురం సంతోష్, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది కొల్లూరి సంపత్ కుమార్, జి.రవితేజ, మంత్రి సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ  ఫ్లోర్ లీడర్ గా మెక్తల వెంకటెయ్య.

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



ఆమనగల్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి. ఆధ్వర్యంలో, 14వ వార్డు కౌన్సిలర్ మొక్తాల వెంకటయ్య ముదిరాజ్. అమనగల్ మున్సిపాలిటి బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్‌గా,11వ వార్డు కౌన్సిలర్ నేనావత్ సునీత ప్రశాంత్ .డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా నియమించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై, నియమితులైన నాయకులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తల్లోజు గీతా ఆచారి, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్లు నేనావత్ నిరంజన్, ఎర్రవోలు మహేష్ ముదిరాజ్, జటావత్ ధోలి, మాజీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కో-కన్వీనర్ నేనావత్ రవి రాథోడ్, బీజేపీ నాయకులు చుక్క అలాజీ, కండె భాస్కర్, నాగిళ్ల లక్ష్మణ్, బండల బాబ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కమిటీ మెంబర్ ఉమ్మగానీ మధు నియామకం

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24**



మహబూబాబాద్ జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ఉమ్మగానీ మధు నియామకం.అక్రిడిటేషన్ కమిటీలో ఉమ్మగాని మధు మెంబర్ గా నియమించిన అవకాశం కల్పించారు. దీనికి సహకరించిన టీయూడబ్ల్యూజే గౌరవ సలహాదారు కె. శ్రీనివాస్ రెడ్డి సార్ కి , టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఖాజా విరహత్ అలీ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ కి, సమాచార పౌరసంబంధాల శాఖ డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, కి మహబూబాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు చిత్తనూరి శ్రీను, గాడిపెల్లి.శ్రీహరి,.హృదయపూర్వక.ధన్యవాదములు

# అకాల వర్షం...అపార నష్టం..




**మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం ఏప్రిల్ 24.**

ఈ రోజు కురిసిన అకాల వడగండ్ల వర్షం కారణంగా గంగారం గ్రామంల్లోని వివిధ రైతులకు చెందిన పంటలు దెబ్బతినడం జరిగింది.గ్రామంలోని జెజ్జరి కృష్ణ కు చెందిన 2ఎకరాల మొక్క జొన్నలు పులుసం రామయ్య.కృష్ణ లకు చెందిన 4 ఎకరాల మొక్క జొన్నలు ఆరుగాలం కష్టపడి పండించి ఎండాకాలం మండే ఎండలు కదా అని ఎండబోయడంతో ఈ రోజు మధ్యానం ఒక్కసారిగా కురిసిన ఈదురుగాలులు వడ గండ్ల వానకు తడిసి ముద్ద అయినవి ఈ సీజన్లో పంటలు పండించాలంటే కత్తి మీద సాములాంటిది ఎండలకు మోటర్లు పలు మార్లు కాలిపోవడం దానికి తోడు సీడ్స్.ఎరువులు అధిక ధరలకు కొని పెట్టుబడి పెట్టిన రైతులు తీర పంట చేతికి వచ్చిన సమయంలో ఇలా వర్షానికి జొన్నలు కొట్టుకుపోయి తడిసి ముద్దవడంతో బోరున విలపిస్తున్నారు దాదాపు 4ఎకరాలకు 2లక్షల రూపాయల నష్టం వాటిలినట్లు పులుసం రామయ్య కృష్ణ లు తెలుపగా.2ఎకరాలకు దాదాపు 1లక్ష రూపాయల నష్టం వాటిలినట్లు జెజ్జరి కృష్ణ తెలిపారు.తమను ప్రభుత్వం ఎలాగైనా ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# ఎంచుకున్న రంగంలో ఏకాగ్రతతో నైపుణ్యత సాధించాలి,




**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 24, 2026:
నిరుద్యోగ యువత తాను ఎంచుకున్న రంగంలో ఏకాగ్రతతో నైపుణ్యత సాధించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో సంక్షేమ వారంలో భాగంగా షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ యువతకు ఏర్పాటుచేసిన నైపుణ్యాభివృద్ధి, కెరీర్ పై అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఎ టి సి ప్రిన్సిపాళ్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ నిరుద్యోగ యువత తాము ఎంచుకున్న రంగాలలో ఏకాగ్రతతో నైపుణ్యత సాధించి జీవితంలో స్థిరపడాలని తెలిపారు. వృత్తి విద్య కోర్సులలో ఆధునిక సాంకేతికతను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తాము ఎంచుకున్న కోర్సులను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగరంగంలో రాణించాలంటే నైపుణ్యత తప్పనిసరి అని, మనం నేర్చుకునే ప్రతి అంశం మనం చేస్తున్న పనిలో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎంచుకున్న సబ్జెక్టులో పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. జర్మన్ దేశంలో ఎలక్ట్రీషియన్, డ్రైవర్, నర్సింగ్ రంగాలకు అవసరం ఉందని ఉందని, నైపుణ్యత గల వారిని ఎంపిక చేసి జర్మన్ భాషను నేర్పించి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో వస్తున్న అవకాశాలకు నైపుణ్యత, అనుభవం తప్పనిసరిగా ఉండాలని, కోర్సు అనంతరం అప్రెంటిస్ షిప్ ద్వారా మరింత నైపుణ్యత నేర్చుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాలు నిర్వహించి అవకాశం ఉన్న చోట ఉద్యోగం కల్పించడం జరుగుతుందని, యువత తాము ఎంచుకున్న కోర్సును ఏకాగ్రతతో నేర్చుకుని, నైపుణ్యత సాధించినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నక్కలపల్లి గ్రామంలో పర్యావరణ హిత రీసైకిల్ ప్లాస్టిక్ బస్ షెల్టర్ నిర్మాణానికి శ్రీకారం

**నక్కలపల్లి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24, చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి.**



కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సి ఐ ఎస్ టి), గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య అభ్యర్థన మేరకు నక్కలపల్లి గ్రామంలో పర్యావరణ హిత రీసైకిల్ ప్లాస్టిక్‌తో బస్ షెల్టర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల క్యాంపస్‌లో మరియు గ్రామంలో ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్ నిర్వహించబడింది. సేకరించిన ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేసి బస్ షెల్టర్ నిర్మాణానికి ఉపయోగించనున్నారు. ఈ నిర్మాణం సుమారు 500 సంవత్సరాల వరకు నిలకడగా ఉండగలిగేలా, అలాగే 240లీజ వరకు ఉష్ణోగ్రతను తట్టుకునేలా రూపొందించబడింది. ఇది స్థిరత్వం మరియు దీర్ఘకాలికతకు ప్రతీకగా నిలుస్తుంది.ఈ కార్యక్రమం ద్వారా వ్యర్థాలను వినియోగదాయక వనరులుగా మార్చుతూ, పర్యావరణ పరిరక్షణలో సి ఐ ఎస్ టి యొక్క నిబద్ధతను స్పష్టంగా చూపిస్తుంది. ఈ ప్రాజెక్ట్‌కు లయన్స్ క్లబ్ జూబ్లీ హిల్స్ హైదరాబాద్ తో పాటు కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కూడా ఆర్థిక సహాయం అందిస్తోంది.ఈ బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జూబ్లీహిల్స్ , హైదరాబాద్ అధ్యక్షురాలు రామసుందరి, పద్మావతి (ఎస్ వి డి జి ఇ ), కె. నాగేశ్వరి, కె. కరుణ (లయన్స్ క్లబ్ జూబ్లీహిల్స్), ఎల్. శ్రీనివాస్ రెడ్డి (ప్రిన్సిపాల్, అరిస్టాటిల్ కాలేజ్), డా. సాయి సత్యనారాయణ రెడ్డి (ప్రిన్సిపాల్, కే జి ఆర్ సి ఇ టి ), డా. పి. సమ్యుక్త (హెడ్, సి ఐ స్ టి), శ్రీ బి. లింగం (అసోసియేట్ హెడ్, సి ఐ స్ టి) , పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, గ్రామ సర్పంచ్ మంగళరాం యాదయ్య, డిప్యూటీ సర్పంచ్ గౌండ్ల నిరంజన్ గౌడ్, వార్డ్ సభ్యులు మల్లేష్, జీవన్, రవీందర్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షులు గౌరీ రవి, శ్రీకాంత్, భాను కుమార్, నవీన్, రమేష్, జంగయ్య, సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు వార్డు సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ పర్యావరణ హిత బస్ షెల్టర్ గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉండటంతో పాటు, స్థిరమైన గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆదర్శంగా నిలవనుంది.

# రైతుకు నమ్మకమైన విత్తనమే అందించడమే లక్ష్యం,

**•తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

ఏప్రిల్ 24, 2026:







రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాల వ్యవసాయ అధికారులు సురేఖ, విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఎఫ్‌పీఓల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్తీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితులలో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా ఈ 2 జిల్లాల్లో పత్తి సాగు విస్తీర్ణం అధికంగా ఉందని, ప్రతి సంవత్సరం నకిలీ పత్తి విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి సాగు మాత్రమే కాకుండా, రైతులు లాభదాయకమైన వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా పెసర, కంది, మినుము, శనగ, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై విత్తన ఉత్పత్తి చేపడుతుందని, కఠినమైన ప్రమాణ పరీక్షల తర్వాత వాటిని ధృవీకరించి రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలలో విత్తనాల కొరత లేదని, సన్న రకాలు బి పి టి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 అందుబాటులో ఉన్నాయని, దొడ్డు రకాలు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 కూడా రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రతి విత్తన డీలర్ విక్రయించాలని, పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలను సకాలంలో అందిస్తామని తెలిపారు. ఈ వానకాలంలో 2 జిల్లాలలో సుమారు 2 లక్షల ఎకరాలలో వరి సాగు అవుతుందని, ఇందుకు 50 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని, కనీసం 20 వేల క్వింటాళ్లను విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. త్వరలో రాబోయే నూతన విత్తన చట్టం రైతుల హక్కులతో పాటు డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా, పంట మార్పిడి చేపట్టేలా వ్యవసాయ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కంది, మినుము పంటలపై అవగాహన కల్పించాలని డీలర్లు కోరగా, విత్తన సరఫరాలో తాము భాగస్వాములం అవుతామని మహిళా సంఘాలు ముందుకు రావడం శుభ పరిణామమని తెలిపారు. పంట సాగులు శాస్త్రీయ, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడి చేయవచ్చని తెలిపారు. సాధారణ పంటలే కాకుండా ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్ల సాగుపై రైతులు దృష్టి సారించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పంట సాగులో వివిధ రకాలైన పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, పంట సాగులో అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ (టెక్నికల్), సహకార అధికారులు, ఏడీఏలు, ఎంఏఓలు, ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆరుబయట ధాన్యం ... రైతుల గుండెల్లో ఆవేదన..

**•ధాన్యం సిద్ధం కొనుగోలు ఎప్పుడు....**
**•ఎఫ్ సీ ఐ....ఎఫ్ ఎ క్యూ నిబంధనలు రైతులకు భారం..**
**•కొనుగోలు ఆలస్యం, అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన.**
**•కొనుగోలు కేంద్రాలు ప్రారంభం మాత్రమే...**
**•ధాన్యం కొనుగోలు లేదు -- దళారుల బారిన పడుతున్న రైతులు..**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్: పినపాక మండలం ఏప్రిల్ 24:






ఆరుకాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే సమయానికి పినపాక మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ, వాస్తవానికి కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. యాసంగి (రబీ) సీజన్‌లో వరికోతలు వేగంగా సాగుతున్నా, కోతలు పూర్తయి 20--30 రోజులు గడిచినా ఇప్పటికీ ధాన్యం కొనుగోలు జరగడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు నిల్వ సదుపాయాల లేమితో తమ ధాన్యాన్ని ఆరుబయట ఉంచి వర్షాల కారణంగా నష్టపోతున్నారు. కొందరు రైతులు పరిస్థితి దారుణంగా మారడంతో దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకొని నష్టపోయారు. మరోవైపు, కొంతమంది రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, మిషన్ల ద్వారా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచినా, గన్ని బ్యాగులు అందక, టోకెన్లు జారీ కాక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పినపాకలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వెంటనే కొనుగోలు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, క్రింది స్థాయిలో మార్పు కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం పినపాక మండలం పోతురెడ్డిపల్లి గ్రామంలోని డీసీఎంఎస్ కేంద్రం వద్ద రైతులు ఆందోళనకు దిగారు. మహిళా రైతు శైలజ రెడ్డి మాట్లాడుతూ, తాను 35 ఎకరాల్లో సాగు చేసి మూడు లారీల ధాన్యాన్ని కేంద్రం వద్ద నిల్వ ఉంచినప్పటికీ, అధికారులు కొనుగోలు చేయడం లేదని తెలిపారు. వీడియో తీస్తున్న సమయంలో వ్యవసాయ అధికారి తనపై దురుసుగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి వెంటనే కేంద్రానికి చేరుకొని, ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ౖరైతుల ఆరోపణ:కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనుగోలు లేకపోవడం గన్ని బ్యాగులు, టోకెన్ల జారీ లో అధికారులు ఆలస్యం చేస్తున్నారని,ఎఫ్ఏక్యూ నిబంధనల పేరుతో కాలయాపన చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కళ్ళల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కాటా పెట్టకపోగా అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి టోకెన్లు, గన్ని బ్యాగులు తక్షణం ఇవ్వాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పినపాక ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్థానిక రైతాంగం గట్టిగా డిమాండ్ చేస్తోంది

# ఘనంగా ఆరాధన దినోత్సవం

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.




భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్య సాయి బాబా ఆరాధన దినోత్సవాన్ని భక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో సమితి అధ్యక్షులు దొంతు శ్రీను అధ్యక్షతన పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా భక్తులు ఆలపించిన భజన కీర్తనలు సత్యసాయి నామస్మరణం మార్మోగింది. భక్తుల రాకతో మందిరం ఆవరణ కోలాహలంగా దర్శనమిచ్చింది. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వర్గాల భక్తులు ఆరాధన దినోత్సవంలో పాలుపంచుకున్నారు. అనంతరం ఆమనగల్లు ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన నారాయణ సేవ (అన్న ప్రసాద వితరణ) కార్యక్రమాన్ని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, ఎర్రవోలు మహేష్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం. ల తో కలిసి ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆరాధన దినోత్సవం లో పాల్గొని సాయి బాబాను ప్రార్థించారు. కార్యక్రమంలో సమితి కమిటీ సభ్యులు డాక్టర్ దొంతు పుల్లయ్య, ఆమనగంటి సంజీవ్ కుమార్, గుర్రం సురేష్, పల్లె అల్లాజి గౌడ్, గాజుల శ్రీను, బ్రహ్మాచారి, తిరుపతయ్య, దాస శ్రీను, జగన్మోహన్, ఆర్టిఏ శేఖర్, శ్రీశైలం, పోలిశెట్టి శ్రీను, పోలిశెట్టి నందు, శ్రీధర్, నాగిళ్ల లింగం, నాగిళ్ల శంకర్, రాజ వర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆలేటి నారాయణ సాగర్, రాము గోల్డ్, ప్రభాకర్, ఆటో మల్లేష్, గంజి వెంకటేష్, దొంతు సంధ్య, సృజన, శైలజ, అలివేలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవాలు

**•చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన**
**•గర్భిణీలకు శ్రీమంతం,పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే**
**•ముఖ్య అతిథిగా సర్పంచ్ లావణ్య**

ఎల్కతుర్తి ఏప్రిల్ 24(జనసముద్రం)






హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలంలోని అంగన్వాడి కేంద్రం వన్‌లో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పోషణ మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునిగడప లావణ్య మాట్లాడుతూ, రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు అయిన సామలు, కొర్రలు, ఆకుకూరలు, గుడ్లు, పాలు, నువ్వులు, బెల్లం వంటి పోషకాహారాన్ని పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది నెలల గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో 3 నుండి 5 సంవత్సరాల పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు రోజువారీ కార్యకలాపాల్లో పాల్గొంటూ, టీచర్లు చెప్పిన విషయాలను చురుకుగా అభ్యసిస్తున్నారని తెలిపారు. పిల్లల అభివృద్ధి కోసం ప్రతి నెల వన్ స్టార్, టూ స్టార్, త్రీ స్టార్ రేటింగ్ విధానం అమలు చేస్తున్నామని, ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలను స్థానిక పాఠశాలలో ప్రవేశానికి సిద్ధం చేస్తున్నామని అంగన్వాడి టీచర్ అంబాల విజయ పేర్కొన్నారు. అలాగే ఆరు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు పిల్లలకు ప్రత్యేక ప్రోగ్రాం కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పోషకాహారంతో పాటు పిల్లల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యతో పాటు ఉప సర్పంచ్ గుడిసెల రాజు, ఏపీఎం కవిత, పిసిఏ కొమ్మిడి కవిత, సరోజన, ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా వర్కర్లు రజిత, జ్యోతి, శ్రావణి, అనుష, జమున, జ్ఞాని, స్వరూప, సుమలత, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటమే మార్గమని పోరాటాల ధోరణే హక్కులను సాధించుకోవాలని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్



తెలంగాణరాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు కార్మికుల సమస్యల పరిష్కరించి తక్షణమే సమ్మెను నిర్మూలించాలని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు

తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజుల నుండి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ఆందోళనతో సమ్మె జేస్తున్న ఆందోళనలో కొందరు డ్రైవర్లు ఆత్మహత్య ప్రయత్నం సరైంది కాదని పోరాడి హక్కులను సాధించుకోవాలని పోరాటమే మార్గమని రోషపతి అన్నారు ఈ క్రమంలో వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్ లో పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకుని ప్రమాదంలో మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోళ్ల శంకర్ గౌడ్ మృతి బాధాకరమని అన్నారు అతని కుటుంబానికి ప్రభుత్వం నష్టపరహారంగా కోటి రూపాయలు ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరినారు తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాల లో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్టీసీలో డ్రైవర్ క్లీనర్ స్టాఫ్ లో ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్నో ఆందోళన చేసిన తప్ప కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని గత ప్రభుత్వాలు నీతి కబుర్లు చెబుతున్నాయి అని అన్నాను కార్మికుల న్యాయం చేయాలని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కార్మికుల కోరికలు పరిష్కరించి సమ్మెను నిర్మూలించాలని కోరి నారు ఈ కార్యక్రమంలో వెంకన్న ప్రసాద్ నాగరాజ్ రామయ్య పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి:



**•పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి శారు కవిత.**

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24



మహబూబాబాద్, జిల్లా

ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పీఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ శారు కవిత డిమాండ్ చేశారు. మహబూబాబాద్ డిపో కార్మికులకు మద్దతుగా ఆమె మాట్లాడుతూ, కార్మికులు చేస్తున్న సమ్మెను నిర్లక్ష్యం చేయడం సరికాదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ సమావేశాల్లో సమస్యలపై చర్చించకుండా కాలక్షేపం చేయడం కాకుండా, కార్మికుల సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం వల్లే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయని అన్నారు. నర్సంపేటలో నిరుపేద కార్మికుడు కోలా శంకర్ గౌడ్ మృతి వంటి ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోనూ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి పరిస్థితులు కొనసాగితే మరెంతమంది బలి అవుతారో అన్న ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపాలని, కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరారు. పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యవర్గం ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, పి వై ఎల్ జిల్లా నాయకులు గుగులోత్ గణేష్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దేవరపల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లఘు చిత్రాల పోటీలకు దరఖాస్తు చేసుకోవాలి,

**•జాతీయ మానవ హక్కుల కమిషన్ మీడియా, కమ్యూనికేషన్ ఉపసంఘాలకులు జైమిని కుమార్ శ్రీవాస్తవ,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

ఏప్రిల్ 24, 2026:

జాతీయ మానవ హక్కుల సంబంధిత లఘు చిత్రాల పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రథమ స్థానానికి 2 లక్షల రూపాయలు, ద్వితీయ స్థానానికి 1 లక్ష 50 వేల రూపాయలు, తృతీయ స్థానానికి 1 లక్ష రూపాయల బహుమతి అందించడం జరుగుతుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ మీడియా, కమ్యూనికేషన్ ఉపసంఘాలకులు జైమిని కుమార్ శ్రీవాస్తవ ఒక ప్రకటనలో తెలిపారు. లఘు చిత్రాలు హిందీ, ఇతర భారతీయ భాషలలో (ఆంగ్ల భాషలో ఉపశీర్షికలతో) కనీసం 3 నిమిషాల నుండి గరిష్టం 10 నిమిషాల నిడివి కలిగి ఉండాలని తెలిపారు. గూగుల్ డ్రైవ్ ను ఉపయోగించి జూన్ 30 తేదీలోగా nhreshortfilm@gmail.com కు పంపించాలని, దరఖాస్తు ఫారం, నియమ నిబంధనల కొరకు ఆన్ లైన్ లో https://nhrc.nic.in, https://nhrc.nic.in/flipbook/file/225 వెబ్సైట్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ప్రవేశ రుసుము లేదని, "హ్యూమన్ రైట్స్ ఇష్యూస్" థీమ్ ఆఫ్ ఫిలిం గా నిర్ణయించడం జరిగిందని, ఫిక్షన్, డాక్యుమెంటరీ, యానిమేషన్ వంటి ఏ రకములోనైనా రూపొందించవచ్చని, 2 జి.బి. లోపు లఘు చిత్రం ఉండాలని తెలిపారు.

## చిన్ననాటి మిత్రుడు స్టూడెంట్ లెఫ్ట్ ఆర్గనైజన్లో కలిసి పోరాడిన మిత్రుడు నీరుడు చంద్రయ్య 58 సంవత్సరాల మరణం చాలా బాధాకరంగా ఉందని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోష పతి ఆవేదన తెలిపారు

జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 25 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్







హుజూర్నగర్ సూర్య ఆర్ట్ పేరు తో చంద్రయ్య అందరికి తెలిసిన వ్యక్తి శుక్రవారం తెల్లవారుజాము గుండెపోటుతో మరణించినాడు ఆయన ఆయన మృతదేహానికి పూలదండ వేసిన అనంతరం రోషపతి మాట్లాడుతూఎక్కడ అన్యాయం జరిగినా చిన్నప్పుడు నుండి ముందుండి పోరాడిన నాయకుడు అదే కోవలు సమాచార హక్కు చట్టం సంరక్షించటం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ ప్రభుత్వం వ్యవస్థ అవినీతి అక్రమాలు బడా బాబుల పెత్తనాలపై పోరాడని చరిత్ర ప్రత్యేకించి చెప్పాలని ఆయన మరణం సామాన్యుడు హక్కులకి వెనకబడిన వర్గాలకు అపారం నష్టమని ఏర్పడిందని ఆవేదం తెలిపారు ఉమ్మడి జిల్లా మొత్తం మీద భూమి సర్వే నెంబర్లు ఎవరి ఎక్కడ హక్కుదారులు ఎవరు అక్రమించినారు అని ఉన్నది ఉన్నట్లుగా చెప్పగలుగున వ్యక్తి ఈ ఉమ్మడి జిల్లాలోనే అరుదైన వ్యక్తి చంద్రయ్యని చంద్రయ్య అంటే చట్టం అని పట్టాలేని పెద్ద సీనియర్ లాయర్ అని కొనియాడారు ఆయన లేని లోటు తీరనిధిఅని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన భార్య రమాదేవి కుమారుడు పవన్ అచ్యుత్ కుమార్తె సుష్మ శ్రీ గయాజుద్దీన్ బాల్య మిత్రులు ప్రముఖులు వివిధ పార్టీ నాయకులు ఆయన మృతదేహానికి పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు


# ఎఫ్‌సీఐ -- ఎఫ్ఏక్యూ విధానం రైతుల పాలిట శాపం...

- ధాన్యం సిద్ధం... కొనుగోలు లేక దళారుల బారిన రైతన్నలు!

ఐకేపీ కేంద్రాలు ఉన్నా కొనుగోలు లేదు -- అధికారుల అలసత్వం తీవ్రం.

- తేమ పేరుతో తిరస్కరణలు... ఎఫ్ ఎ క్యూ నిబంధనలతో కాలయాపన..
- మిల్లర్లు -- అధికారులు కుమ్మక్కు ఆరోపణలు..
- ఎంఎస్పి ధర కలగానే మిగిలిపోనుందా... దళారుల చేతిలో రైతు నష్టం..
- ఎఫ్ సీ ఐ కేంద్ర ప్రభుత్వం నిబంధనలతో తీవ్రంగా నష్టపోతున్నామంటున్న తెలంగాణ రైతన్న...

**జనసముద్రం న్యూస్ -- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 24:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రైతుల పరిస్థితి రోజురోజుకు దారుణంగా మారుతోంది. ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునే సమయంలో, ఎఫ్‌సీఐ మరియు ఎఫ్ఏక్యూ నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయి.జిల్లాలోని పలు ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ, వాస్తవానికి కొనుగోలు ప్రక్రియ సక్రమంగా కొనసాగకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతలు పూర్తై వారాలు, నెలలు గడిచినా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో రైతులు తమ పంటను ఆరుబయట ఉంచి వర్షాల భయంతో కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### తేమ -- ఎఫ్ ఏ క్యూ పేరుతో కాలయాపన:

రైతులు ఆరోపిస్తూ, తేమ శాతం 17% లోపే ఉండాలనే నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ, ధాన్యాన్ని తిరస్కరిస్తున్నారని తెలిపారు. ఎఫ్ఏక్యూ నిబంధనల పేరుతో అనవసరంగా ఆలస్యం చేస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో సడలింపులు ఉన్నప్పటికీ తెలంగాణలో మాత్రం కఠినంగా అమలు చేయడం అన్యాయమని విమర్శిస్తున్నారు.

### దళారుల వైపు రైతుల దారి:

కొనుగోలు ఆలస్యం కారణంగా రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తోంది. కొంతమంది రైతులు, "అధికారులే దళారులకు అమ్ముకోవాలని సూచిస్తున్నారు" అని ఆరోపించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

### ఐకేపీ -- మిల్లర్ల వ్యవహారంపై అనుమానాలు:

ఐకేపీ కేంద్రాల నుంచి మిల్లర్లకు పంపిన ధాన్యాన్ని తిరిగి పంపించడం రైతులకు పెద్ద భారంగా మారింది. మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై తేమ పేరుతో ధాన్యాన్ని తిరస్కరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

వర్షాల ముప్పు -- నిల్వ సదుపాయం లేక రైతు నిద్రలేని రాత్రులు ఒకపక్క వర్షాలు ముంచుకొస్తుండగా, మరోపక్క కోల్డ్ స్టోరేజ్ వంటి సరైన నిల్వ సదుపాయాలు లేక రైతులు రాత్రింబవళ్లు ధాన్యాన్ని కాపాడుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు.

### రైతుల ప్రధాన డిమాండ్లు:

వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి
ఎంఎస్పీ ధరకు ప్రతి గింజ కొనాలి
ఎఫ్ఏక్యూ నిబంధనలను సడలించాలి
గన్ని బ్యాగులు, టోకెన్లు వెంటనే ఇవ్వాలి
నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగతిన జమ చేయాలి

"రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం బాగుంటుంది" అని చెప్పే ప్రభుత్వాలు, క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతాంగం గట్టిగా డిమాండ్ చేస్తోంది. ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత ఎన్. వినయ్‌కు ఘన సన్మానం

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24**




మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్. వినయ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రదానం చేసే ప్రతిష్టాత్మక "దళిత రత్న అవార్డు"కు ఎంపికై, రవీంద్ర భారతిలో అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా హనుమాన్‌పేట్ ఎస్సీ, ఎస్టీ, బీసీ అంబేద్కర్ ఫ్యామిలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్‌పేట్ కమ్యూనిటీ హాల్‌లో గురువారం వినయ్ కు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో వినయ్ సతీమణి శాంతాభాయి, దయాకర్, ఏవీ స్వామి, శంకర్ రావు, సుజాత, ప్రవీణ్, భాస్కర్, కె. ప్రసాద్, జి. నర్సింహ, సీతారాములు, ఎస్. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు నాయకులు, వినయ్ వికలాంగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఆయనకు లభించిన ఈ అవార్డు మరింత సేవా స్ఫూర్తిని కలిగించాలని ఆకాంక్షించారు.ఈ సన్మానం నిర్వహించిన అసోసియేషన్ సభ్యులకు వినయ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న కుక్కముడి వెంకన్న

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24**



మహబూబాబాద్ జిల్లా, మండలం, జమండ్లపల్లి గ్రామానికి చెందిన కుక్కముడి వెంకన్న ఎన్నో ప్రజా సేవ కార్యక్రమాలు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం డా,, బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా షెడ్యూల్ కులాల హక్కుల పరి రక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ బాబు చేతుల మీదుగా అవార్డు తీసుకొని, శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా దళిత రత్న అవార్డు కుక్కమూడి వెంకన్న తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిధులుగా ఎస్ సి ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సోమారపు వీరాస్వామి, జమండ్లపల్లి 3వ వార్డు కౌన్సిలర్ రజిత లింగస్వామి, బి ఆర్ ఎస్ 2వ వార్డు అధ్యక్షులు అంబాల గోవర్ధన్, 3వ వార్డు అధ్యక్షులు మారగాని సురేష్, మాజీ కౌన్సిలర్ అంబాల జ్యోత్స్న శివకుమార్, ఏఎంసి డైరెక్టర్ మల్లయ్య, రావుల యాకయ్య, అంబాల కుమార్, శనిగరపు కుమార్, పుట్ట సత్యనారాయణ, సన్నిల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 24, 2026:**





ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దృవపత్రాల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు( స్థానిక సంస్థలు) కలెక్టర్ పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజల ఆలోచనలో మార్పు రావాలని, ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న ప్రజలు విద్య, వైద్యం మాత్రం ప్రైవేటు వైపే మొగ్గ చూపుతున్నారని, ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలలో సకల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలకు కల్పించి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించడం జరిగిందని, ఈ అవకాశాన్ని మహిళలు వినియోగించుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగస్వామ్యులైన ఎ.పి. ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంస్థ ప్రతినిధి లింగమూర్తిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పి.డి. సుభాష్, టి ఎం సి లు చంద్రయ్య, శ్రీధర్, శిక్షణ నిర్వాహకురాలు ఫర్హాన నాజ్, స్కిల్ ఇంచార్జ్ శబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# సారపాకలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపుదాడి

**11 మంది అరెస్ట్ రూ57 వేల నగదు స్వాధీనం**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ ఏప్రిల్:24**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేశారువిశ్వసనీయ సమాచారం మేరకు సారపాకలోని ఓ జామాయిల్ తోటలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి చేయగా అక్కడ పేకాట ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకున్నారు ఈ దాడిలో రూ 57,000/- ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు పట్టుబడిన వారిని బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు బూర్గంపాడు పోలీసులు పేకాటలో పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసారు

# ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్

**బిజెపిలో చేరుతున్న రాఘవచద్దా తదితరులు**

ఆమ్‌ఆద్మీ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల్లో ముగ్గురు పార్టీకి గుడ్‌బై చెప్పి.. బీజేపీలో చేరబోతున్నారు. వీరిలో ప్రస్తుతం రాజ్యసభ ఆప్ డిప్యూటీ లీడర్ అశోక్ కుమార్ మిట్టల్ కూడా ఉన్నారు. ఇటీవలే రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి నుంచి తొలగించిన ఆప్.. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. కానీ, ఇప్పుడు ఆయన కూడా పార్టీని వీడి బీజేపీలో చేరబోతున్నారు. ఈ విషయాన్ని ఆప్ రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ బహిష్కృత నేత రాఘవ్ చద్దా వెల్లడించారు. శుక్రవారం రాఘవ్ చద్దా, అశోక్ కుమార్ మిట్టల్, సందీప్ పాఠక్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి, బీజేపీలో చేరబోతున్నట్లు వెల్లడించారు. రాజ్యసభలో మూడింట రెండొంతుల ఆప్ సభ్యులు కలిసి బీజేపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. అంటే రాజ్యాంగం ప్రకారం ఈ ముగ్గురూ కలిసి ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారు. ఇలా ఒక సభలో ఒక పార్టీకి చెందిన మూడింట రెండు వంతుల మంది సభ్యులు.. అధికార లేదా వేరే ఏ పార్టీలోనైనా చేరవచ్చు. ఇలా చేరితే, పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. దీంతో ఈ ముగ్గురి రాజ్యసభ సభ్యత్వానికి ఢోకా లేకపోవచ్చు. ఇక, రాఘవ్ చద్దా, అశోక్, సందీప్.. ముగ్గురూ 2022 నుంచి ఆప్ తరఫున రాజ్యసభలో సభ్యులుగా కొనసాగుతున్నారు. తాజా మీడియా సమావేశంలో రాఘవ్ చద్దా మాట్లాడుతూ 'ఆమ్ ఆద్మీ పార్టీ కోసం 15 ఏళ్లపాటు చెమట, రక్తం చిందించాను. ఇప్పుడు ఆ పార్టీ తన సిద్ధాంతాలు, విలువలు, నైతిక అంశాల నుంచి పూర్తిగా పక్కకు తప్పుకొంది. ఆమ్ ఆద్మీ పార్టీ తన స్వార్థ ప్రయోజనాల కోసం తప్ప దేశం కోసం, జాతి ప్రయోజనాల కోసం పని చేయడం లేదు. ఇది చాలా మంది ఎప్పటినుంచో చెబుతున్నారు. ఇప్పుడు నేను కూడా అదే అనుకుంటున్నా. నేను సరైన పార్టీలో లేనని భావిస్తున్నా. సరైన వ్యక్తిని.. తప్పుడు పార్టీలో ఉన్నా. అందుకే ఈ రోజే ఆమ్ ఆద్మీ పార్టీకి దూరంగా ఉంటున్నా. ప్రజల కోసం వెళ్తున్నా' అంటూ ప్రకటించారు. తమతోపాటు స్వాతి మాలివాల్, హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సింగ్ సహ్నే కూడా త్వరలో ఆప్‌ను వీడి బీజేపీలో చేరుతారు అంటూ రాఘవ్ వెల్లడించారు. అలాగే, తాను మోదీ, అమిత్ షా నాయకత్వంలో పని చేయబోతున్నట్లు వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం.. రాఘవ్ చద్దాకు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా చోటు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# కేరళను ఠారెత్తిస్తున్న ఎండలు

**గతంలో ఎప్పుడూ లేనంతగా ఉష్ణోగ్రతలు**

**స్వీయ నిర్బంధంతో ఇంట్లోనే ఉండాన్న సిఎం**



కేరళలో గత రెండు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఆ రాష్ట్రంలో అధిక తేమతో కూడిన త్రీవమైన వేడి కనీసం ఏప్రిల్ 27 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ నీతా కె. గోపాల్ వెల్లడించారు. వడదెబ్బకు ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఒకరిద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోవిడ్-19 తరహాలో ఇప్పుడు సెల్ఫ్ లాక్ డౌన్ అంటే స్వీయ నిర్బంధం పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండ తగిలే సమయాల్లో నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా ఉండేందుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అనవసర ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలలో పనులు మానుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. అలాగే ఈ సమయంలో బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, క్రీడా కార్యక్రమాలు నిషేధించ నున్నట్లు వెల్లడించారు. వడగాలుల హెచ్చరికల దృష్ట్యా, పాలక్కాడ్, కొల్లాం, త్రిస్సూర్ జిల్లాల్లో పండుగల సమయంలో పగటిపూట జరిగే ఏనుగుల ఊరేగింపులు, బాణాసంచా ప్రదర్శనలను నివారించాలని లేదా వాయిదా వేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రయాణికులకు, ప్రజలకు తాగునీటిని అందించడానికి నీటి ట్యాంకులను, నీడ ఉన్న విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు, కుటుంబశ్రీ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలసట లేదా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎండదెబ్బకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి వైద్య సహాయం అందించాలని విజయన్ కోరారు..

# హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన

**సోషల్ మీడియా ద్వారా యువత టార్గెట్**

**మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ**

ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం పోలీసులు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని.. సోషల్ మీడియాలో అపరిచితులతో సంబంధాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే ట్రాఫికింగ్‌ను తగ్గించవచ్చని చెప్పారు.

# ఏ ఎస్ ఆర్ విజ్ఞాన్ భవన్ లో మేడే సాంస్కృతిక కార్యక్రమాలు




**జనసముద్రం న్యూస్, డాబాగర్డెన్స్,విశాఖపట్నం,ఏప్రిల్25,**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 25వ తారీఖున ఫుల్ డే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అల్లూరి సాంస్కృతిక విజ్ఞాన కేంద్రం,గురజాడ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు దండు నాగేశ్వరరావు చెప్పారు,, మేడే కి సంబంధించిన గేయాలు,పాటలు,డాన్సులు, ఏకపాత్రబినయాలు కళాకారులు ప్రదర్శించవచ్చని చెప్పారు,, కళాప్రదర్శనలో పాల్గొన్న కళాకారులకు ఒక మెడల్,,అభినందన పత్రం ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు,,

## మాచర్ల పట్టణ న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

## అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ గౌస్ పాష, బత్తుల బాబురావు (వకీల్ సాబ్) ఎన్నిక



**జనసముద్రంన్యూస్,మాచర్ల టౌన్, ఏప్రిల్ 24;**

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో ది 24.04.2026 శుక్రవారం రోజున, మాచర్ల కోర్టు నందు, మాచర్ల పట్టణ న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది . ఈ సంఘానికి అధ్యక్షునిగా షేక్ గౌస్ పాష , ప్రధాన కార్యదర్శిగా బత్తుల బాబురావు (వకీల్ సాబ్), ఉపాధ్యక్షులుగా గంగుల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీగా వేములూరి బ్రహ్మాచారి, ట్రెజరర్ గా షేక్ ఖాసిం, లైబ్రరేరియన్ గా గనిపల్లి జ్యోతి, లేడీ రిప్రజెంటేటివ్ గా పూజల మాధవి ఎన్నిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మానికొండలో విషాదం:

## కవల పిల్లల అంతిమ యాత్రలో పాల్గొన్న వల్లభనేని వంశీ





**గన్నవరం, ఏప్రిల్ 24: జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గం మానికొండ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన కొమరవల్లి అశోక్ దంపతులకు జన్మించిన ప్రథమ సంతానం (కవల పిల్లలు) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబంలో పెను విషాదం నిండింది. కళ్లముందే కవల పిల్లలు ప్రాణాలు విడవడంతో తల్లిదండ్రుల రోదనలు గ్రామస్తులను కన్నీరు పెట్టించాయి.

ఈ విషయం తెలుసుకున్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ వెంటనే మానికొండ గ్రామానికి చేరుకున్నారు. మరణించిన పసికందుల పార్థివ దేహాల వద్ద నివాళులర్పించిన ఆయన, అశోక్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. పుట్టిన కొద్ది రోజులకే కవల పిల్లలు మృత్యువాత పడటం అత్యంత దురదృష్టకరమని, ఆదేవుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

అనంతరం గ్రామంలో నిర్వహించిన కవల పిల్లల అంతిమ యాత్రలో వంశీమోహన్ స్వయంగా పాల్గొన్నారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో వంశీ వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని మృతి చెందిన పసికందులకు నివాళులర్పించారు.

## పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ




**మొగల్తూరు ఏప్రిల్ 24 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యలయం లో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ సెక్రెటరీ పరిమానందరావు నేతృత్వంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభ నందు పంచాయతీలో ముందుగా జాతిపిత మహాతగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ చిత్రపటాలకు మూలమాల వేసి అనంతరం అభివృద్ధి ప్రణాళిక కోసం చర్చించారు.

ఈ కార్యక్రమం లో గ్రామ కూటమి నాయకులు, మామిడిశెట్టి సత్యనారాయణ గుబ్బల నాగరాజు ముక్కు పుల్లయ్య, రాజేష్, లక్కు బాబి, కొప్పాడి నాగరాజు, వై. గణపతి, సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మొగల్తూరు మండలంలో మైనింగ్ అధికారులు మెరుపు దాడి

## పలు వాహనాలు సీజ్



**మొగల్తూరు ఏప్రిల్ 24 జన సముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలంలో మైనింగ్ మరియు విజిలెన్స్ అధికారులకు రాబడిన సమాచారం మేరకు మొగల్తూరు తహశీల్దార్ కే. రాజకీశోర్ సమక్షంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పేరుపాలెం గ్రామ శివారు దిబ్బలపల్లవ పాలెం గ్రామంలో అక్రమ ఇసుక త్రవ్వకాలు చేయుచున్న జెసిబి వాహనాన్ని సీజ్ చేసి, త్రవ్వకం చేసిన భూమి కొలతలు తీసుకొని తదుపరి చర్యల నిమిత్తం వివరములు సేకరించినారు.

అదే విధముగా మొల్లపర్రు బీచ్ వద్ద అనధికార లేఔట్ ను కొలతలు తీసుకొని తదుపరి చర్యల నిమిత్తం వివరము సేకరించియున్నారు.

అదే విధముగా కాళీపట్నం గ్రామంలో జెసిబి మరియు ట్రాక్టర్ ను సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో మైనింగ్ ఏ డి యస్. మల్లేశ్వర రావు, మైనింగ్ ఏ జి, జి వెంకటేశ్వరరావు, విజిలెన్స్ ఆర్ ఐ కె . వెంకట రమణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## చమర్తి జగన్ మోహన్ రాజు ను మర్యాద పూర్వకంగా

## కలిసిన నూతన ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 24:**

రాజంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ఇటీవల ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా శాంతిభద్రతలను పరిరక్షించాలని,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా కర్తవ్యాన్ని నిర్వర్తించాలని,సి.ఐ నీ చమర్తి జగన్ మోహన్ రాజు సూచించారు.

## పల్నాడు జిల్లా పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట

## రూ.21,683 కోట్ల పెట్టుబడులతో భారీ ప్రాజెక్టుల విస్తరణ : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



పల్నాడు జిల్లా కలెక్టర్, కృతిక శుక్లా

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, ఏప్రిల్ 24:**

పల్నాడు జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసే దిశగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించబడింది. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రస్తుతం రూ. 21,683.79 కోట్ల అంచనా వ్యయంతో 10 భారీ ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని, వీటి ద్వారా సుమారు 11,120 మందికి ఉపాధి లభించనుందని కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యంగా దాచేపల్లి లో మై హోమ్ సిమెంట్స్ (రూ. 1550 కోట్లు), నువోకో విస్టాస్ కార్పొరేషన్ (రూ. 2500 కోట్లు), మరియు మాచర్లలో నందా గ్లోబల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ (రూ. 10,000 కోట్లు) వంటి మెగా ప్రాజెక్టులు వేగంగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు.

జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగా 4,600 ఎంఎస్ఎంఈ యూనిట్ల రిజిస్ట్రేషన్ మరియు రూ. 253 కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేసే లక్ష్యంలో భాగంగా బొల్లాపల్లి, రాయవరం, గుండ్లపల్లి మరియు నడికుడి ప్రాంతాల్లో పారిశ్రామిక ఎస్టేట్ల పనులు పురోగతిలో ఉన్నాయని, రాయవరం ఫేజ్-2 పనులు ఇప్పటికే పూర్తయ్యాయని సమావేశంలో చర్చించారు. చిలకలూరిపేట లోని కార్పెంట్రీ మరియు దుర్గిలోని రాతి శిల్పకళా క్లస్టర్ల అభివృద్ధికి డిపిఆర్ (డిపిఆర్) సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు రూ. 23.04 కోట్ల ప్రోత్సాహకాలకు ఆమోదం తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, పారిశ్రామిక అనుమతులలో జాప్యం లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి సజ్జా.వెంకట సురేష్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ఏ. లక్ష్మణ స్వామి, కమర్షియల్ టాక్సెస్ ఆఫీసర్ కె.రామలింగయ్య, ఏపీఎస్ఎఫ్సీ బ్రాంచ్ మేనేజర్ పి. వెంకయ్య, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టి.రాజు, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ నజీమా బేగం, ఏపీసీపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. యలమంద, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ మహమ్మద్ జమీర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కె.ఎస్ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్రవంతి పాఠశాలలో మహిళా భద్రతపై అవగాహన సదస్సు:

## దిశ యాప్, చట్టాలపై విద్యార్థినులకు పోలీసుల దిశానిర్దేశం





**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**

స్థానిక స్రవంతి ఉన్నత పాఠశాలలో గన్నవరం సి.ఐ ఆదేశాల మేరకు విద్యార్థినులకు మహిళా భద్రత మరియు ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.ఐ. ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎస్.ఐ. ప్రశాంతి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. ముఖ్యంగా 'దిశ' యాప్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లలో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని, ప్రమాదకర పరిస్థితుల్లో ఎస్.ఓ.ఎస్ (SOS) బటన్ నొక్కితే నిమిషాల వ్యవధిలోనే పోలీసులు బాధితుల వద్దకు చేరుకుంటారని స్పష్టం చేశారు.

అలాగే ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, వేధింపుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎస్.ఐ. ప్రశాంతి ప్రత్యేకంగా వివరించారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అసభ్యకర ఘటనలు ఎదురైతే తక్షణమే 100 లేదా 112 నంబర్లకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థినులు చదువుతో పాటు ఆత్మరక్షణ మెళకువలు నేర్చుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవచ్చని ఎస్.ఐ. ప్రశాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## 14 ఏళ్ల అంపాపురం గ్రామ వాసుల కలను సహకారం చేసిన

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**- ప్రజాదర్బార్‌లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే**
**- ఏలూరు కాలువ ద్వారా కోడు కాలువను బాగు చేయించి చెరువులకు నీరు మళ్లింపు.**
**- గ్రామంలోని మూడు చెరువులు నిండటంతో హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.**
**- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పనితీరును అభినందించిన మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు.**






**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలో గత 14 ఏళ్లుగా చుక్క నీరు లేక వెలవెలబోతున్న మూడు చెరువులకు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పూర్వ వైభవం తీసుకొచ్చారు. గ్రామంలోని మూడు చెరువులు ఎండిపోవడంతో ప్రజలు, పశువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గుర్తించిన ఆయన, ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో గ్రామస్తులు సమస్యను తెలియజేయగానే తక్షణమే స్పందించి ఏలూరు కాలువ నుంచి వచ్చే కోడు కాలువను యుద్ధ ప్రాతిపదికన సరిచేసి మూడు చెరువుల్లోకి నీటిని విడుదల చేయించారు. పోలవరం కాలువ సమీపంలో ఉన్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల ఇన్నేళ్లుగా చెరువులకు నీరు రాక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. వేసవికాలంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే సమయంలో తీసుకున్న ఈ చర్యతో గ్రామంలోని సుమారు మూడు వేల పశువులకు, రైతులకు, ప్రజలకు ఉపశమనం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పనితీరుపై మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావుతో పాటు గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తూ, కూటమి ప్రభుత్వం సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

## కుక్కునూరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో,

## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు...

**- గ్రామపంచాయతీ చరిత్ర పనితీరు గురించి వివరించిన స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు.**
**- కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి, తెలుగుదేశం, జనసేన, సిపిఐ నాయకులు.**





**కుక్కునూరు డి 24 ఏప్రిల్ 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కుక్కునూరు మండల కేంద్రంలో గల కుక్కునూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి నరసింహారావు గారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ 24 ఏప్రిల్ 1992లో అమలులోకి వచ్చినదని, నాటినుండి గ్రామాలలో గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ వ్యవస్థ పని చేస్తున్నదని తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ధార్మిక సెల్ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మాచార్యులు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో అధికారులతో పాటు గ్రామస్తులు కూడా భాగస్వామ్యంతో సహకరించి గ్రామపంచాయతీ అభివృద్ధికి గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రతకు తోడ్పాటు ఇవ్వాలని సూచించారు. జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మోదుపరపు వెంకన్న బాబు మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి ఇటువంటి దినోత్సవాలు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ వచ్చిన తరువాతే జరుగుతున్నదని, తద్వారా గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఇది వేదిక అవుతుందని తెలియజేశారు. సిపిఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో త్రాగునీరు వీధిలైట్లు డ్రైనేజీ తదితర సమస్యల గురించి అధికారుల ముందు ఉంచారు. సమావేశం అనంతరం గ్రామం పరిశుభ్రంగా ఉండటానికి కృషి చేస్తున్న స్వచ్ఛ భారత్ సిబ్బంది స్వచ్ఛ కార్యకర్తలు అయినా పారిశుద్ధ కార్మికులకు, వారి యొక్క సేవను గుర్తించి, సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పిచ్చుక హరిబాబు, బిజెపి పార్టీ కుకునూరు మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, గ్రామపంచాయతీ కార్యదర్శి ధర్మ గోవిందు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కుక్కునూరు మండల ప్రధాన కార్యదర్శులుగా మణికంఠ మరియు రామాచారి నియామకం.

## ప్రకటించిన మండల అధ్యక్షులు కే వి ఎన్ దొర




**కుక్కునూరు ది 24 ఏప్రిల్ 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

కుక్కునూరు మండల కేంద్రం లో జరిగిన మండల కమిటీ సమావేశం నందు, మండల పార్టీ అధ్యక్షులు కే వి ఎన్ దొర ఆధ్వర్యంలో, కుక్కునూరు మండల బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు గా దొడ్డిపట్ల బాల మణికంఠ మరియు మైసాక్షి రామాచారి లను నియమించడం జరిగింది.

ఈ సందర్భంగా నూతనంగా గా నియమించబడిన ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మండలం లో పార్టీ బలోపేతానికి, నాయకులను, కార్యకర్తలను సమన్వయం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళదామని, ప్రజలకు అధికారులకు మధ్య వారధి ల పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన బిజెపి పార్టీ జిల్లా నాయకులకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భవన నిర్మాణ కార్మికులు సభ్యత్వం నమోదు చేసుకోవాలి : పేరుపోగు జార్జి

**జనసముద్రం న్యూస్, మాచర్ల, ఏప్రిల్ 24;**

మాచర్ల పెన్షన్ అసోసియేషన్ భవన్ నందు శుక్రవారం జరిగిన సమావేశంలో దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు సభ్యత్వం నమోదు చేసుకోవాలని. కార్మికులైన ప్రతి ఒక్కరూ.కార్మిక శాఖ ఆఫీస్ నందు నమోదు చేసుకోవాలని, కార్మికుల సంక్షేమ పథకాలు
సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల పెన్షన్ భవనం నందు మాట్లాడటం జరిగింది. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యర్రసాని జక్రయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్మికుల కార్డులు ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని. పాత కార్డులు రెన్యువల్ చేయించుకోవాలని కార్మికుల హక్కులు ప్రతి ఒక్కరిది అని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి మోషే మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు ఈ యొక్క కార్డు పేదవారికి ఆసరాగా ఉంటుంది.

ఈ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డప్పు మరియు జానపదం కళాకారులు ఆదిరాల ఆదాం, పెయింట్ మేస్త్రి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# విద్యా మిత్ర వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ




**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 24/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం విద్యా మిత్ర వాలంటీర్లకు ఒకరోజు ప్రత్యేక ఓరియంటేషన్ కార్యక్రమంమండల విద్యాశాఖ అధికారి కే.స్వామి నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ నెల 27వ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు వాలంటీర్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్వచ్ఛందంగా విద్యాబోధన చేయనున్నారు. రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు గారు వాలంటీర్లకు బోధనాంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లను ఎంఈఓ ప్రత్యేకంగా
అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఔత్సాహిక ఉపాధ్యాయులు మరియు ఎం.ఆర్.సి సిబ్బంది పాల్గొన్నారు.

# మహాభారత యజ్ఞం లో. భీష్ముని విజయం

**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24**

అన్నమయ్య జిల్లా రామపురం మండలం . రామాపురం నందు ఈరోజు జరిగినటువంటి మహాభారత యజ్ఞ కార్యక్రమంలో. భీష్మ విజయం. మరియు. కర్ణుని జననం కథను. హరికథ భాగవతారని. శారద గొప్పగా హరికథ రూపంలో ప్రజలను ఆకట్టుకున్నారు. కర్ణుని జననం కథలు దుఃఖ రూపంలో హరిదాసు గారు భక్తతులను. దుక్క సాగరంలో మరిపించారు.

మరియు. హరిదాసు. శారద భక్తాదులకు. విజ్ఞప్తి. మహాభారత కథను భక్తిశ్రద్ధలతో వినాలి కానీ కాలక్షేపం కోసం ఉండకూడదు

ఎంతో భక్తి శ్రద్ధలతో వినాలని అన్నారు

మరియు. తబలిస్ట్. సోమశేఖర్. శివతాండవం అద్భుతంగా వాయించి బత్తాదులను. ఆనందంతో ముంచి ఎత్తారు

ఈ కార్యక్రమానికి . వచ్చిన ప్రజలకు భక్తాదులకు. కమిటీ తరఫున అన్నప్రసాద కార్యక్రమం జరిపించారు

1. హరిదాసు. శారద



2. హార్మోనిస్ట్.A. సుదర్శన్
3. తపలిస్టు.M.K సోమశేఖర్
4. వైలెన్.యమ్ హేమ కుమార్

మరియు. మహాభారత ధర్మకర్త శ్రీ మద్దిరేవుల రమేష్ రెడ్డి. ఆగ్రో వెంకట్రాంరెడ్డి. అయోధ్య పురం. చిన్న రెడ్డి. గాలివీటి దామోదర్ నాయుడు. పియ్యాల వెంకట
సుబ్బయ్య. గంపసుబ్బరాయుడు. జి వి రమణ. సూర్యనారాయణ రెడ్డి. భక్తవత్సల రెడ్డి. ప్రసాద్. అయోధ్య పురం బాబుల్ రెడ్డి.పి . మహేష్. వెంకటేష్. పాల్గొన్నారు

# కారంపూడి లో జరిగిన సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**జనసముద్రం న్యూస్, కారంపూడి, ఏప్రిల్ 24;**



భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని కారంపూడి సత్యసాయి సేవా సమితి వారి పర్యవేక్షణలో దాతలైనటువంటి తుమ్మేపల్లి నాగేశ్వరరావు నాగమణి దంపతులచే ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారి ప్రసాదం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో భక్తులకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పంగులూరు అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేవా సదన్ సభ్యులు అయినటువంటి వెచ్చా వరలక్ష్మణరావు, తుమేపల్లి నాగేశ్వరరావు, కజ్జం పెద్ద ఆంజనేయులు, సూరే ప్రసన్న రామకృష్ణ, కొత్తమాసు మోహన్ రావు, సూరే సుబ్రహ్మణ్యం, గర్రె సుధాకర్, కొత్తమాసు రామకృష్ణ , ఆతుకూరి గోపి, వెచ్చా వాసు, ఆతుకూరి కృష్ణారావు, వేముల లింగయ్య, నాగారపు రంగారావు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు. స్వామి వారి ఆశీస్సులతో సుమారు 2000 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది.

# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఏలూరు జిల్లా కమిటీ సమావేశం.

**పీలేరుపాడు ది 24 ఏప్రిల్ 2026**
**జనసముద్రం ప్రతినిధి మణికంఠ**

వెలేరుపాడు మండలం అల్లూరి నగర్ లో కట్టం వీరాస్వామి అధ్యక్షతన సమావేశం జరిగినది.

ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేచ్చలా రంగారెడ్డి, ఏలూరు జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్కే గౌస్ మాట్లాడుతూ, 2024 జూలైలో పెదవాగు ప్రాజెక్టు తెగిపోయి మూడు సంవత్సరాలు కావస్తున్న, గండి నిర్మాణం ను నిర్లక్ష్యం చేస్తూ ప్రజల భూములకు సాగునీరు ఇవ్వకుండా ఆంధ్ర.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఈనాటి వరకు కాలయాపన చేస్తూ, ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ముందుకు వచ్చినప్పటికీ ఆంధ్ర ప్రభుత్వం నుండి ఎటువంటి హామీ ఇవ్వలేదని, ప్రాజెక్టు గండి నిర్మాణం చేపట్టాలని 2024 నుండి ఈనాటి వరకు సిపిఐ



ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆయకట్టు రైతులతో గ్రామ, గ్రామాన సభలు, సమావేశాలు చేపట్టి రైతులను చైతన్యపరిచి వేలాది మందితో ధర్నాలు.. వినతి పత్రాలతో జిల్లా కలెక్టర్, , ఎస్. టి, ఎస్. సి జాతీయ కమిషన్ సభ్యులు,ఐటిడిఏ పిఓ, పోలవరం ఎమ్మెల్యే, స్థానిక అధికారులను కలిసి ఉద్యమం కొనసాగిస్తున్నదని, ఈరోజు అల్లూరు నగర్ సమావేశం వెంటనే పెదవాగు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని కోరుతూ 14,000 ఎకరాల ఆయకట్టు సాగు భూములు, 50 గ్రామాల లో ,వేలాది మంది రైతులతో ఇంటింటికి తిరిగి, ప్రతి రైతుతో నెల రోజులపాటు సంతకాల సేకరణ చేపట్టి, రైతు సంతకాల తో కూడిన వినతి పత్రాలతో రాష్ట్ర ప్రభుత్వం వద్దకు.. చలో విజయవాడ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించాం. ఈ రైతు సంతక సేకరణ ఉద్యమ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను, రైతు సోదరీ, సోదరులను జిల్లా కమిటీ కోరుతుంది.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, మండల గ్రామ నాయకులు ఇందూరి శ్రీను, చిలుకూరి లక్ష్మయ్య, రమేష్,రాము, యశోద, రత్నం, కుమారి, కామేశ్వరి పాల్గొన్నారు.

# విశ్రాంత ఎం.పి.డి.ఓ, ప్రభాకర్ రెడ్డి, విమలమ్మ దంపతులు అన్నదానం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 24**
**(నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం మండల అభివృద్ధి అధికారిగా 50 మండలాలలో 50 మంది ఎం.పీ.డీ. ఓ ,ల లో ఉత్తమ ఎం.పీ.డీ.ఓ ,గా 26-01-2011 ఆనాటి జిల్లా కలెక్టర్ శశి భూషణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అవార్డు అందుకున్న జిల్లాలోని నంబర్ వన్ ప్రథమ స్థానం సాధించిన విశ్రాంత ఎం.పీ.డీ.ఓ ,నలమారు ప్రభాకర్ రెడ్డి పదవీ విరమణ పొందిన
విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి దంపతులు నలమారు ప్రభాకర్ రెడ్డి ,నలమారు విమలమ్మ దంపతులు ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు




గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలోని నివాసులు వాస్తవ్యులు నలమారు ప్రభాకర్ రెడ్డి, నలమారు విమలమ్మ, దంపతులు సదరు గ్రామ పంచాయతీ లోని పాపిరెడ్డి పల్లె సమీపంలో అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు మూడు పూటలా ఉదయం టిఫిన్ ఇడ్లీ వడ సాంబార్ చట్నీ, మధ్యాహ్నం వైట్ రైస్ పప్పు రసం పెరుగు సాయంత్రం ఆల్పాహారం ఏర్పాటు చేసి గొప్ప మానవత్వం చాటుకున్నారు

వీరు ఓబులవారిపల్లె మండలం పెద్దఓరంపాడు గ్రామం దివంగత ప్రభుత్వ ఉపాధ్యాయులు కీర్తిశేషులు నలమారు. జయరామి రెడ్డి గారి కుమారుడు విశ్రాంత మండల అభివృద్ధి అధికారి (ఎం. పి. డి. ఓ) నలమారు ప్రభాకర్ రెడ్డి, కోడలు నలమారు విమలమ్మ దంపతులు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి. జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24**

లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గొల్లపల్లి గ్రామంలో లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం రాష్ట్ర రవాణా,యువజనఏ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకొని వీలైనంత తొందరగా అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించేటందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు చేపట్టిందని కూటమి ప్రభుత్వంలో బడుగు మరియు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. మంత్రి సోదరులు ఇప్పటికె అనేక గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారాని మంత్రి



సోదరులుచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అనేకమంది ఆకర్షితులై తొందర్లోనే మంత్రి సోదరుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేటట్టు సిద్ధంగా ఉన్నారని యనమల మదన్మోహన్ తెలిపారు. ఇప్పటికె అనేక గ్రామాలలో వేసవి దృష్ట నీటి ఎద్దడి తలెత్తకుండా త్రాగునీరు మరియు సాగునీరుకి అవసరమైనటువంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.

యనమల మదన్ మోహన్ గారి వెంట అనంతపురం గంగమ్మ ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు యాదవ్, దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, కోనంపేట



సర్పంచ్ లక్ష్మీనారాయణ, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధనుంజయ యూనిట్ ఇన్చార్జిలు బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు యోగాంజుల్ఏ రెడ్డి, నాగమల్లయ్య నాయుడు, కదిరప్ప నాయుడు, బీదగాని రమణయ్య, గంగయ్య, దేవరింటి రవీంద్ర నాయుడు,, మహేష్ నాయుడు, శివమల్లీ నాయుడు, చిన్నిరి, వలస మల్లికార్జున, నాగరాజు,చింతకుంటపల్లి బాబు,పిల్లగువ్వల నాగార్జున,సహదేవ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది

# లక్కిరెడ్డిపల్లెలో ఆర్ఎస్కే సిబ్బందికి 2 రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24**

లక్కిరెడ్డిపల్లె మండలంలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్కే) సిబ్బందికి 2 రోజులపాటు నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ శిక్షణ కార్యక్రమం మొదటి రోజు విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ఆర్ఎస్కే సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పద్ధతులపై విస్తృత అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఏడీఏ (అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) జయరాణి ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, ఉపయోగాలు మరియు లాభాలను విశదీకరించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందడం, నేల సారవంతం పెరగడం, రసాయనాల వినియోగం తగ్గడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని మరియు రైతుల ఆరోగ్యం కాపాడబడుతుందని తెలిపారు.

మండల వ్యవసాయ అధికారి రాజకుమారి పీఎండ్స్ (వర్షాకాలానికి ముందస్తు విత్తనాల చల్లే విధానం) లక్ష్యాలపై వివరించి, మండలంలో ఎక్కువ మంది



రైతులతో ఈ పద్ధతిని అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా వర్షాలు వచ్చిన వెంటనే పంటలు మొలకెత్తి మంచి దిగుబడులు ఇస్తాయని పేర్కొన్నారు.

మండల మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ ప్రకృతి వ్యవసాయంలో అమలు చేస్తున్న హాఫ్ మూన్ మోడల్, ఏ-గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్ వంటి ముఖ్యమైన మోడళ్లను ప్రాక్టికల్ డెమోతో వివరించారు. ఈ మోడళ్ల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, నేల తేమ నిల్వ, పంటల ఉత్పాదకత



పెరుగుదల సాధ్యమవుతుందని తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమం మొత్తం 2 రోజులపాటు నిర్వహించబడుతుండగా, ఈరోజు మొదటి రోజు కార్యక్రమం విజయవంతంగా సాగింది.

కార్యక్రమానికి ఏడీఏ జయరాణి , మండల వ్యవసాయ అధికారి రాజకుమారి , మండల మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ ఆర్ఎస్కే సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరై శిక్షణలో పాల్గొన్నారు.

# అనాధ శవానికి దహన కార్యక్రమాలు నిర్వహించిన మానవతా సభ్యులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 24**

రామాపురం మండలం బండపల్లి బస్ స్టాప్ వద్ద గుర్తుతెలియని రోజు భిక్షాటన చేసుకునేటటువంటి వ్యక్తిని క్రితం రోజు చనిపోయినాడు శవానికి సంబంధించినటువంటి వారు ఎవరు రాకపోవడంతో రామాపురం మండలం ఏఎస్ఐ గోపి నాయక్ మరియు పిసి ఆదినారాయణ రోజున లకిరెడ్డిపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నందు మార్చరీలో ఉంచడం బాడీ ఫ్రీజర్ లో ఉంచడం జరిగింది అలాగే శవానికి సంబంధించినటువంటి వారు ఎవరైనా వస్తారని ఉద్దేశంతో పేపర్ ప్రకటనలో వేయించిన కూడా ఎటువంటి స్పందన లభించకపోవడంతో శుక్రవారం లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తెలుగు యువత మండల అధ్యక్షుడు మరియు మానవతా స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు అయినటువంటి కొలిమి పకీరయ్య అనాధ శవాన్ని శాంతి రథం ద్వారా హిందూ స్మశానవాటికైనా లక్కిరెడ్డి పల్లెలో హిందూ ధర్మ ప్రకారము ఆ శవానికి దహన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఇందులో రామాపురం మండల ఏఎస్ఐ గోపీ నాయక్ పిసి ఆదినారాయణ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

